ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 7 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 76 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాళేశ్వరంపె డొంకతిరుగుడు



# బిఆర్ఎస్ కాదు..అది డిఆర్ఎస్

### అదో దెయ్యాల రాజ్యసమితి
### కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
### ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
### యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు





భువనగిరి,జూన్6: పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం.

## కాశ్మీర్‌లో మరో అద్భుతం
# ఆవిష్కరణ

### చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
### రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
### ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
### శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు




శ్రీనగర్,జూన్6:ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సింధూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శు క్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి

# బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

### ఆమోదయోగ్యం కాదంటూకేంద్రానికి లేఖలు
### తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హైదరాబాద్,జూన్ 6:
బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్‌పాటిల్, నిర్మలా సీతారామన్‌కు లేఖలు రాశామని చెప్పారు.
ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.



# ఆర్బీఐ సంచలన నిర్ణయం

### కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు
### రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
### గృహ,వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీలు..ఇఎంఐలు

ముంబై,జూన్6:
ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది




## నీట్- 2025 ఎంట్రన్స్
# టెస్ట్ వాయిదా

### ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
### వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జూన్6
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను



# రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,జూన్ 6:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో



# బిఆర్ఎస్ కాదు..అది డిఆర్ఎస్

కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు**

గంధమల్ల రిజర్వాయర్‌నును గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్ కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు.

మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు- మరో 75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు- 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి.

నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు- తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది. ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు- ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు-తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం. అప్పట్లో బ్యాంకు వడ్డీ రేటు 8.50శాతం ఉంటే.. నెలకు రూ.43,391 చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆర్‌బీఐ మూడు దఫాల్లో వడ్డీ రేట్లను సవరించడంతో ఈఎంఐ మొత్తం రూ. 40,280కి తగ్గనుంది. అంటే నెలకు దాదాపు రూ.3వేల పైనే ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా దాదాపు రూ.7.12లక్షల మేర వడ్డీ భారం తగ్గుతుంది. ఒకవేళ ఈఎంఐని స్థిరంగా ఉంచుకొని కాలవ్యవధిని మార్చుకుంటే గనుక.. రుణ చెల్లింపు గడువు దాదాపు మూడు సంవత్సరాల వరకు తగ్గుతుంది. ఈ ఏడాది జనవరిలో 240 నెలల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆర్‌బీఐ ఊరటతో ఈ కాలవ్యవధి 206 నెలలకు తగ్గుతుంది. అంటే వడ్డీ భారం దాదాపు రూ.14.78 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో బ్యాంకులు ఎంత వేగంగా వినియోగదారులకు ఆ ప్రయోజనాన్ని బదిలీ చేస్తారనే దానిపై ఈ ఊరట ఆధారపడి ఉంటు-ంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటుపై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి.

# కాళేశ్వరంపె డొంకతిరుగుడు



హైదరాబాద్,జూన్ 6: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ తప్పేమీ లేదన్నట్లుగా, అంతా కేబినెట్ నిర్ణయం మేరకే జరిగిందని ఈటెల రాజేందర్ బుకాయిస్తున్నారని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆర్థిక మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రాజెక్టు నిధులతో తనకు సంబంధమే లేదని అనడం హాస్యాస్పదమని వ్యాఖ్యలు చేశారు. దేశమంతా కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కోడై కూసిందన్నారు.కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి విచారణ అనంతరం ఈటెల వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని... వేల కోట్ల అవినీతి జరిగిందంటూ గతంలో అనేక సార్లు ప్రధాని సహా పలువురు ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. కానీ ఈటెల అందుకు భిన్నంగా ఈరోజు కమిషన్ ఎదుట ఇచ్చిన వివరణను చూస్తే కేసీఆర్‌తో కుమ్మక్కయినట్లు- స్పష్టమైందన్నారు. కాళేశ్వరంలో ఈటెలకు కూడా వాటాలు ముట్టినందునే కేసీఆర్‌కు అనుకూలంగా మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతిపై పల్లెత్తు మాట కూడా విచారణ కమిషన్ ఎదుట ఎందుకు చెప్పలేదని ఈ-టె-లను ప్రశ్నించారు. ప్రజలు, రైతుల నుంచి వచ్చిన ఒత్తిళ్ల మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచినట్లు- ఈటెల చెప్పడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. ఈ-టె-ల ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు-ందని అన్నారు. కేసీఆర్‌ను కాపాడేందుకు పూర్తిగా వకాల్తా పుచ్చుకుని వివరణ ఇచ్చినట్లు- ఎంపీ మాటల ద్వారా కన్పిస్తోందన్నారు. పక్కా ప్రీ ఎ÷-లాన్ ప్రకారం కేసీఆర్, హరీష్ రావు, ఈ-టె-ల కూడబలుక్కుని ఒక్కటే సమాధానాలు చెప్పాలని, అవినీతి జరగలేదని బుకాయించేందుకు సిద్ధమై వచ్చి పచ్చి అబద్ధాలు వల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ-టె-ల వ్యాఖ్యలు చూస్తుంటే హరీష్ రావుతో ఆయన రహస్యంగా భేటీ- అయ్యారని తాను చెప్పిన మాటలు నిజమని తేలిందన్నారు. టెక్నికల్ కమిటీ- ఇచ్చిన నివేదిక ఆధారంగానే ప్రాజెక్టు కట్టారని చెబుతున్నారన్నారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని మొత్తుకున్న బీజేపీ నాయకులు ఇప్పుడ ఏ ముఖం పెట్టు-కుని మాట్లాడతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌తో బీజేపీకి ఉన్న లోపాయికారి ఒప్పందం మేరకే కేసీఆర్‌ను కాపాడేందుకు ఈటెలతో వివరణ ఇప్పించారా అని నిలదీశారు. దీనిపై బీజేపీ నాయకత్వం సమాధానం చెప్పాలన్నారు. లేదంటే ప్రధాని సహా బీజేపీ పెద్దలకు కూడా వాటాలు ముట్టినట్లే అని.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలంతా భావించాల్సి వస్తుందన్నారు. 'కాళేశ్వరం విషయంలో బీజేపీ తన పంథా మార్చుకుందా? ఈ-టె-ల ఇచ్చిన వివరణ ఆయన సొంతమా? లేక బీజేపీ విధానమా? కాళేశ్వరంలో అవినీతి జరిగిందని బీజేపీ చెబుతుంటే... అసలు అవినీతే జరగలేదని మాట్లాడుతున్న ఈ-టె-లపై చర్యలు తీసుకునే దమ్ముందా? కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించేందుకు సిద్ధమా?' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# సిమ్లా ఒప్పందం రద్దుపై పాక్ మడతపేచీ

## ఎలింటి నిర్ణయ తీసుకోలేదన్న విదేశాంగ శాఖ

ఇస్లామాబాద్,జూన్6:

ఇటీవల పహల్గామ్ దాడి తరవాత భారత్ సిమ్లా ఒప్పందం రద్దుచేస్తూ ప్రకటన చేసింది. అయితే దనీఇని పాక్ పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన తర్వాత నుంచి భారత్-పాక్ సంబంధాలు పూర్తిగా క్షీణించాయి. భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని 9 ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మే 8,9,10 తేదీల్లో పాక్ సైన్యం భారత మిలిటరీ బేస్‌లపై దాడికి యత్నించగా.. మన దళాలు తిప్పికొట్టాయి. ఆ తర్వాత పాక్ అభ్యర్థన మేరకు భారత్ ఆపరేషన్ సిందూర్‌కు తాత్కాలిక విరామం ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌తో 1972లో జరిగిన సిమ్లా ఒప్పందం నుంచి వైదొలగే అంశంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పాకిస్థాన్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందానికి ఇక విలువలేదు.. అదొక డెడ్ డాక్యుమెంట్ అని వ్యాఖ్యానించారు. సింధూజలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేశారో లేదో తెలియదు గానీ.. సిమ్లా అగ్రిమెంట్ పనైపోయిందని పేర్కొన్నారు. దీంతో తాము 1948 నాటి స్థితికి చేరుకొన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న నియంత్రణ రేఖ కాస్తా కేవలం కాల్పుల విరమణ రేఖగా భావిస్తామన్నది ఆయన ఉద్దేశం. 1948 భారత్-పాక్ యుద్ధం తర్వాత దీనిని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విదేశాంగశాఖ ప్రతినిధి వివరణ ఇస్తూ భారత్‌తో ఏ ద్వైపాక్షిక ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి అధికారికంగా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో ప్రస్తుతం ఆ దేశంతో ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ద్వేపాక్షిక ఒప్పందాలు అమల్లో ఉంటాయఅని ఆ దేశానికి చెందిన ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్‌కు వెల్లడించారు. 1971లో భారత్-పాక్ యుద్ధం తర్వాత ఈ ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం భారత్-పాక్ సంబంధాల నిర్వహణకు సంబంధించిన చర్యలు తీసుకొంటారు. ఈ ఒప్పందం ద్వారా శాంతియుత ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని రెండు దేశాలు తీర్మానించాయి. ఇందులో కశ్మీర్ అంశమూ ఉంది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరుదేశాలు మూడో దేశం జోక్యం లేకుండా ద్వైపాక్షిక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలి. జమ్మూ కశ్మీర్‌లో కాల్పుల విరమణ లైన్‌గా నియంత్రణ రేఖను పునర్నిర్వచించడం. దానిని మార్చకూడదన్న నిర్ణయానికి రెండు దేశాలు కట్టుబడటం. బంగ్లాదేశ్ సార్వభౌమత్వాన్ని గుర్తించడంతోపాటు- ఆ దేశంతో సంబంధాలను సాధారణ స్థితికి తేవడానికి పాకిస్థాన్ కట్టుబడటం వంటి అంశాలున్నాయి.

# రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా

ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరపున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.

వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ- తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కూ ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# ఎన్నో ప్రతేకతలు ఉన్న చీనాబ్ రైలు వంతెన

**విపరీతమైన గాలులు..భకంపాలను తట్టుకునేలా నిర్మాణం**

**భారత్ సహా అనేక విదేశీ కంపెనీల కలయికతో బ్రిడ్జి పూర్తి**

**ఈఫిల్ టవర్ కన్నా, కుతుబు మినార్‌కన్నా అత్యంత ఎత్తు**



శ్రీనగర్,జూన్6: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రారంభించారు. ఇది ఎన్నో ప్రత్యేకతలను సంతరించుకుంది. నిర్మానం మొదలు, ఎత్తు వరకు అన్నీ ప్రత్యేకతలు దీని సొంతం. ఈ ప్రాజెక్టు కశ్మీర్ లోయను మిగతా ప్రాంతాలను అనుసంధాస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అత్యంత కీలకమైన విషయం ఏంటంటే.. కొత్త రైల్ మార్గంలో ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చ్ వంతెనను నిర్మించారు. అదే చీనాబ్ రైల్వే వంతెన. ఈ మార్గంలో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. చీనాబ్ నదికి 359 మీటర్ల ఎత్తులో దీనిని నిర్మించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన వంతెన. ఇది ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తు, ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే ఐదు రెట్లు ఎత్తుగా ఉంటుంది. ఈ వంతెన కాట్రా, శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని 3 గంటలు తగ్గించనుంది. ఇది ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింక్‌లో భాగం. ఈ వంతెన సలాల్ ఆనకట్ట సమీపంలో చీనాబ్ నదిపై 1,315 మీటర్ల పొడువుతో నిర్మించారు. ఈ వంతెనను తీవ్రమైన భూకంపాలు, భారీ స్థాయిలో గాలులు వీచినా తట్టుకుని నిలబడేలా నిర్మించారు. ఈ అద్భుతమైన వంతెన నిర్మాణం వెనుక చాలా కంపెనీల శ్రమ దాగి ఉంది. విపత్కర పరిస్థితుల్లో, కఠినమైన భూభాగాల్లో ఈ వంతెనను నిర్మించడానికి అంతర్జాతీయ స్థాయిలోని కంపెనీలు, భారతీయ సంస్థలు సంయుక్తంగా పనిచేశాయి. వంతెన రూపకల్పన, నిర్మాణ బాధ్యతలను వీఎస్ఎల్ ఇండియా, దక్షిణ కొరియాకు చెందిన అల్ట్రా కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అప్పగించారు. దీని పునాది డిజైన్ బాధ్యతను బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు అప్పగించారు. ఇక పునాది స్థిరత్వాన్ని ఢిల్లీకి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్లేషించింది. ఈ వంతెనను బ్లాస్ట్ ప్రూఫ్‌గా నిర్మించడంలో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంసంథ కూడా భాగస్వామ్యమైంది. ఫిన్లాండ్‌కు చెందిన డబ్ల్యూఎస్పీ గ్రూప్ వయాడక్ట్, ఫౌండేషన్‌లను రూపొందించగా.. జర్మన్‌కు చెందిన లియోన్‌హార్డ్ ఆండ్రా కంపెనీ ఆర్చ్‌ను రూపొందించింది. చీనాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ చేశారు. 'జూన్ 6, జమ్మూ కశ్మీర్ ప్రజలకు నిజంగా ప్రత్యేకమైన రోజు. రూ. 46,000 కోట్ల విలువైన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడం జరుగుతుంది. ఇది ప్రజల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అసాధారణ మైన నిర్మాణ శైలితో పాటు చీనాబ్ రైలు వంతెన జమ్మూ, శ్రీనగర్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. అంజి వంతెన భారతదేశంలోనే మొట్టమొదటి కేబుల్ స్టేడ్ రైలు వంతెనగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# దళిత బాలికపై సామూహిక అత్యాచారం

## గర్భం దాల్చడంతో వెలుగులోకి దాష్టీకం

పుట్టపర్తి,జూన్ 6: మరో దారుణంవెలుగు చూసింది. మైనర్ బాలికను సామూహిక అత్యాచరంతో గర్భవతిని చేశారు. తొమ్మిదో తరగతి చదువుతోన్న ఓ దళిత బాలికను పలువురు యువకులు మాయ మాటలతో మభ్యపెట్టారు. ఆ క్రమంలో ఆ బాలికపై వారు సామూహిక లైంగిక దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఆ బాలిక గర్భవతి అయింది. అయితే ఆ బాలిక ఇటీవల కాలంలో తరచూ తీవ్ర అనారోగ్యానికి గురవుతోంది. దీంతో ఆమెను తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. వైద్యులు ఆ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆమె గర్భవతి అని తెలిపారు. ప్రస్తుతం ఆ బాలికకు ఆరో నెల అని వైద్యులు వెల్లడించారు. దీంతో కుమార్తెను నిలదీయడంతో.. జరిగిన సంఘటనను తన తల్లిదండ్రులకు వివరించింది.

అనంతరం వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి మండల పరిధిలోని ఏడుగుర్రాలపల్లి గ్రామంలో చోటు-చేసుకుంది. ఈ ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను తల్లిదండ్రుల సమక్షంలో ఆ బాలికను పోలీసులు విచారించారు.

# ప్రభుత్వం మారితే గృహలక్ష్మీ లబ్ధిదారులు మారతారా : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

**హన్మకొండ జిల్లా/పరకాల నియోజకవర్గం/అక్షరం న్యూస్:**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గంలో ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ గారి చొరవతో పరకాల నియోజకవర్గంలో గృహాలక్ష్మీ పథకానికి 3000మంది లబ్ధిదారులను ఎంపిక చేశాము.. నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి అధికారులు తిరిగి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు.జిల్లా కలెక్టర్ల చేతులమీదుగా పంపిణీ చేసిన మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.అవి ఇప్పుడు చెల్లవా.గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులు సొంతింటి నిర్మాణాన్ని చేపట్టి సగం పనులు పూర్తి చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవీకానీ హామీలను, మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోయి ఆ పార్టీకి ఓట్లు వేయడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గృహలక్ష్మి నిధులు ఆపేసింది.తమకు న్యాయం చేయాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోకపోవడమే కాకుండ నిధులు ఇవ్వలేదు. లబ్ధిదారులతో కల్సి పలుమార్లు జిల్లా కలెక్టర్లకు, ప్రభుత్వానికి విన్నపం చేశాము.అయిన స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు అనుకూలంగా స్పందించిన న్యాయస్థానం, గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలను సైతం కోర్టు జారీ చేసింది.ప్రభుత్వాలు మారితే అర్హులు,లబ్ధిదారులు మారతారా అంటూ ప్రభుత్వంపై న్యాయస్థానం మొట్టికాయలు వేసి మరి లబ్ధిదారులకు న్యాయం చేయాలని హూకుం జారీ చేసింది.కోర్టు తీర్పు తమకు వ్యతిరేకంగా రావడంతో ఎమ్మెల్యే అధికారంలో ఉన్నాము కదా అని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో గృహాలక్ష్మీ పథకానికి ఎంపికైన అసలైన లబ్ధిదారులను పక్కన పెట్టి తమ పార్టీ కార్యకర్తలకు, అనుచరులను ఎంపిక చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో పార్టీలు చూడలేదు, ప్రాంతం చూడలేదు, కులం మతం చూడలేదు. వాళ్లు అర్హులా కాదా అని మాత్రమే చూశాము.కానీ కాంగ్రెస్ మాత్రం అలా కాదు. ఇప్పటికైన కండ్లు తెరిచి అసలైన లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే జిల్లాలోని



లబ్ధిదారులందరితో కల్సి ధర్నాలు,రాస్తోరోకోలతో నిరసన తెలిపి లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాడతాను. ఆరు గ్యారంటీల అమలు లేదు,రైతుభరోసా లేదు, ఆసరా లేదు.
మా హాయాంలో అమలు చేసిన పథకాల ఊసే లేదు.ఇప్పటికైన ప్రభుత్వం కండ్లు తెరవాలి.గృహలక్ష్మి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజాసేవకుడు ఇబ్రహీం మరణం బాధిత ప్రజలకు తీరని లోటు లోటు.

**ఇబ్రహీం ఆశయాలు మహోన్నతమైనవి .**
**ఇబ్రహీం మృతిపట్ల ఘన నివాళి.**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 6/ అక్షరం న్యూస్ – : ఆపదలో, కష్టాల్లో ఉన్నవారికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ తాను స్థాపించిన ట్రస్టు ద్వారా అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించిన ఇబ్రహీం అకాల మృతి బాధాకరమని, బాధిత ప్రజలకు తీరని లోటని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణం, ఖిద్మతే ఇన్సానియల్ ట్రస్టు వ్యవస్థాపకుడు, బూడిదగడ్డ ఏరియాకు చెందిన ఇబ్రహీం కూసుమంచి గ్రామం వద్ద జరిగిని రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బూడిదగడ్డ బస్తీలో ఇబ్రహీం మృతదేహాన్ని సందర్శించిన కూనంనేని ఘననివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేద కుటుంబమైనప్పటికీ ఆపదలో ఉన్నవారికి తనవంతు సహకారాన్ని అందించాలనే సదుద్దేశంతో ట్రస్టును స్థాపించి ట్రస్టు సభ్యుల సహకారంతో అనేక స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహించడని, కరోనా కష్టకాలంలో ఉపాధి కోల్పోయిన పేదలను ఆదుకున్నాడని, కరోనా బాదితుల ప్రాణాలు కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశాడన్నారు, తుఫాను, వరద భాదితులకు సహకారం అందించిందన్నారు. ట్రస్టు సేవలను మారుమూలపల్లెలకు సైతం విస్తరించి పేదలకు అండగా నిలిచాడని, అయన మహోన్నతమైన



ఆశయాలను కొనసాగించేలా ట్రస్టు సభ్యులు కృషి చేయాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, అజీజ్, జమీల్, సిపిఐ నాయకులు బోయిన విజయ్ కుమార్, పల్నాటి ప్రశాంత్ తదితరులున్నారు.

# చిన్నారుల కళ్లలో ఆనందమే లక్ష్యం

**2 వందల మంది రక్తదానం చేయడం హర్షణీయం.**
**పుట్టినరోజు పిలుపుతో వందల మంది రక్తమివ్వడం గర్వకారణం..**
**ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు**
**శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)**
తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కళ్ళలో ఆనందాన్ని చూడటమే లక్ష్యంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు "శ్రీ బాలాజీ ఎస్టేట్స్" అధినేత వాత్సవాయి రవి అభిప్రాయపడ్డారు.
రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ నేతృత్వంలో చేపట్టిన ఈ శిబిరంలో 2 వందల మంది శ్రీ బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ సిబ్బంది, ఉద్యోగులు, అభిమానులు తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ తన పుట్టిన రోజును పురస్కరించుకుని ఇచ్చిన ఒకే ఒక్క పిలుపును అందుకుని వందలాది మంది రక్తదానం చేయడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఇది హర్షించదగిన పరిణామమన్నారు. తలసేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు నిత్యం నెత్తుటి యుద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. బాల్యంలోనే పసిపిల్లలు బలిపీఠం ఎక్కు కూడదని సంకల్పంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.అలాంటి పిల్లలకు రక్తం ఇచ్చి కాపాడటం మనందరి కర్తవ్యంగా భావించాలని తెలిపారు. అందుకే తన జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు బదులుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని భావించినట్లు స్పష్టం చేశారు. "సంకల్ప" స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన ఈ రక్తదాన శిబిరానికి వందలాదిగా తరలిరావడం శుభ పరిణామం అన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తల సేమియా పిల్లలకు రక్తం ఎక్కించడంతో పాటు మెడిసిన్స్ అవసరం కూడా అధికంగా ఉంటుందని బావించి శ్రీ బాలాజీ ఫౌండేషన్ తరపున 2 లక్షల రూపాయలు విరాళంగా చెక్కు రూపంలో ఇవ్వడం జరిగిందన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం వత్సవాయి రవి జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రేణుక రవి, కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ప్రధాన కార్యాలయం ఇన్ చార్జ్ పోగుల రవికుమార్, సంకల్ప స్వచ్ఛంద సంస్థ పౌండర్ అనిత, రవి కుమార్, డాక్టర్ నారాయణ మూర్తి, కార్యాలయం సిబ్బంది, మార్కెటింగ్ సిబ్బంది, సంకల్ప ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం-తహసీల్దార్.

సంగారెడ్డి/అందోల్/రాయికోడ్/జూన్06/అక్షరం న్యూస్:- భూభారతి చట్టం అమల్లో భాగంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు రాయికోడ్ మండలంలోని మహాభాత్పూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, రైతులతో మాట్లాడి వారి సందేహాలు నివృత్తి చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదస్సుల్లో సాదాబైనామాలు, పెండింగ్ మ్యుటేషన్లు, సక్సేషన్స్ విస్తీర్ణంలో తప్పుల సవరణ, శివాయ్ జమేదార్, పట్టాపాస్బుక్లో తప్పుల సవరణ తదితర అన్ని రకాల సమస్యలు పరిష్కరించుకోవచ్చున్నారు.
రైతులు తప్పనిసరిగా భూమికి సంబంధించిన కాగితాలు కలిగి ఉంటే సులభంగా పట్టా అవుతుందని, పట్టాలు పొందడం వల్ల రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే లాభాలన్నింటిని పొందవచ్చని, ప్రత్యేకించి రైతుబంధు, రైతుబీమా, బ్యాంకు రుణాలు వంటివి పొందవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు, గ్రామ పంచాయతీ మొదటి సర్పంచ్ తనయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్గొయ్ లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ సందీప్ కుమార్, బి.జర్నుగొండ, ఎల్గొయ్ నాగయ్య, జంజూరు జైపాల్, అవుటి అశోక్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి ...

**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ స్థానిక సీపీఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఈనెల 14 15 16 తేదీలలో సత్తుపల్లి డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు తల్లాడ మండలం కుర్నవలిలో జరుగుతున్నాయి మూడు రోజులపాటు జరిగేఈ శిక్షణా తరగతులకు 250 మంది ప్రతినిధులు పాల్గొంటారు పార్టీ సభ్యులకు సైదాంతిక అవగాహన కొరకు ప్రతి సంవత్సరం నిర్వహించటం సర్వసాధారణం కానీ నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో కూరుకు పోతున్న తరుణంలో సోషలిస్టు సమాజం పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగించిప్రస్తుత సమాజాన్ని అవగాహన చేసుకునేందుకు రాజకీయ శిక్షణ అవసరమని ఈ శిక్షణ పార్టీ సభ్యులందరినీ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు బాధ్యత వహించి హాజరు పరిచి జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్రావు పులి కృష్ణయ్య సేలం పకీరమ్మ కళ్యాణ కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు అత్యంతల చెన్నయ్య కట్టా దర్గయ్య పేరసాని వెంకటయ్య కర్లకంత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి..

**పి వై ఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి. రాకేష్**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి, గత టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వలే కాలయాపన చేస్తుందని పి.వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ విమర్శించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం లో పి వై ఎల్ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ వి రాకేష్ మాట్లాడారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని పదేళ్లయిన ఇవ్వలేదని, ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహించింది అన్నారు. ఆ ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు. కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని, ఇప్పటికే కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వమే కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, స్టడీ మెటీరియల్ ప్రభుత్వమే అందించాలని, లైబ్రరీలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి జై భరత్ నగర అధ్యక్ష కార్యదర్శులు ధరణ్ రవీందర్ నాయకులు రమేష్ బాలు పాల్గొన్నారు.

# జూన్ 10 న బీసీ రిజర్వేషన్ సదస్సు కు తీన్మార్ మల్లన్న రాక..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6( అక్షరంన్యూస్)**
ఖమ్మం : ఖానాపురం హవేలీ, పూలే అంబేడ్కర్ అధ్యయన వేదికలో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ కరపత్ర ఆవిష్కరణ జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . ఆకుల గాంధీ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత
ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . రేపు జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్సు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా
ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ దేవి , టీవీ రాజు , సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణకుమార్ , పసుపులేటి నాసరయ్య , పెరుగు వెంకటరమణ యాదవ్ , మట్టి ప్రసాద్ , దక్కలి సురేష్ తదిరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు, ఉద్యోగస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి....

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)

నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు, విస్మరించిన యువ వికాసం, నిరుద్యోగ సమస్యలు, విద్యారంగ సమస్యల పై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ ఖమ్మం పట్టణం లో బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

నిరుద్యోగ యువతకు, ఉద్యోగస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి.

6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలు కాదు కదా అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదు.

రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందని ప్రజలను నమ్మించడం కోసం క్యాబినెట్ సమావేశం పెట్టినట్టుంది.

ప్రజల సమస్యలు చర్చించడానికి కాదు. ప్రజా వ్యతిరేకత కప్పి పుచ్చడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టారు.

రాజీవ్ యువ వికాసానికి 16 లక్షల 22 వేల అప్లికేషన్ లు వచ్చాయని, అది వికాసం చెందక ముందే విధ్వంసం అయింది.

ఊరిచ్చి ఊరిచ్చి ఒక్క పీఆర్సీ ఇస్తానంటున్నారు. 2వది ఆరు నెలల తర్వాత అంటున్నారు. అది హక్కుగా వచ్చేదే కదా? మీ గొప్పదనం ఏంటి?లి

ఇదే జిల్లాకు చెందిన మంత్రి బట్టి విక్రమార్క గారే అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టారు. కాబట్టి, దాని పై క్యాబినెట్ లో ఎందుకు చర్చించలేదో చెప్పాలి.

కాంట్రాక్ట్ ఉద్యోగుల శ్రమదోపిడి పై చర్చ జరగాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వారికి కూడా ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయం అందాలి.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పై చర్చ లేదు. ఉద్యోగ నోటిఫికేషన్ ల పై క్లారిటీ రాలేదు. క్యాబినెట్ సమావేశంలో ఏం చర్చ జరిగింది అసలు!?

ఎట్టకేలకు రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని, క్యాబినెట్ అంటూ ఒకటి ఉందని, గెలిపించి అధికారం ఇచ్చిన కర్మకు అర్నెల్లకోసారి ప్రజల గురించి ఆలోచిస్తున్నారని మీడియా ద్వారా ప్రజలకు చెప్పడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టినట్టు స్పష్టమైంది.

?? ఎనకటికి ఒక సామెత ఉండేది. ముందు నాగలి సక్కగ పోతే వెనక నాగలి సక్కగ వస్తదని.. కాని, కాంగ్రెస్ పార్టీలో దేశవ్యాప్తంగా మొదటి నుండి అంత వంకరేనాయె. రేవంత్ రెడ్డి వచ్చాక ఆది ఇంకా ఆగం ఆగం జగన్నాథం అయ్యే.

??కానీ, ఈ ఈ క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు చూస్తే ప్రజల సమస్యలు దూరం చెయ్యడానికి, పాలన పై చిత్తశుద్ధి తో పెట్టినట్టు లేదు. ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చడం కోసం పాలనకు డెంటింగ్ చెయ్యడం కోసం పెట్టినట్టుంది.

??6 గంటల పైగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ప్రధాన కారణమైన ఆరు గ్యారంటీల అమలు పై అసలు చర్చ జరగలేదు.

??ఆరు గ్యారెంటీలు కాదుకదా అర గ్యారంటీ పైన కూడా క్లారిటీ ఇవ్వాలేదు.

??ప్రజలంతా ఆశగా ఎదురుచూసిన అంశాలు కాకుండా, ఇందులో కూడా ఏ నిర్ణయం తీసుకుంటే అందులో కొంత కమిషన్ నలవొచ్చో చూసుకొని వాటినే ముందేసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది.

??యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన ఉద్యోగ నోటిఫికేషన్ ల పై ఊసే లేదు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగాల పై మాట్లాడుతారు అనుకున్నాం. ఆఖరికి క్యాబినెట్ సమావేశంలో కూడా ఉద్యోగాల ఊసే లేదు.

??పైగా ఎక్కడ మీటింగ్ పెట్టినా, ఎక్కడ ఉద్యోగాల అంశం వచ్చినా 60 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చామని బుకాయిస్తున్నారు.

??%దీ=ూ% ప్రభుత్వం లో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లీటర్లు ఇచ్చి నేనే ఇచ్చానని పోసులు కొడుతున్నారు.

??ఇది చూస్తుంటే రేవంత్ రెడ్డి వ్యవహారం మంది పెళ్ళిళ్ళకు మంగళహారతి పెట్టినట్టు ఉంది.

??స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత అబద్ధాల కొరుగా పట్టపగలే అబద్దాల నిజం చెయ్యడానికి సిగ్గు లేకుండా ప్రయత్నం చేస్తుంటే ఇంకెవరు నమ్ముతారు అందుకే నిస్సిగ్గుగా నన్నెవరూ నమ్మడం లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. నీలాంటి వాణ్ణి అలాగే చూస్తారు మరి!

??ఊరూరా యువ వికాసం పేరుతో నానా హంగామా చేసి ఇప్పుడు 16 లక్షల 22 వేల రాజీవ్ యువ వికాస అప్లికేషన్ లు వచ్చాయని యువ వికాసాన్ని మూలన పడేశారు.

??ఒక ప్రభుత్వాన్ని ప్రారంభిస్తామని ఉన్నపళంగా మూలన పడేసిన ఏకైక ప్రభుత్వం ఇది. యువ వికాసం ప్రారంభం కాకముందే విధ్వంసం అయిపోయింది.

?? పైగా యంగ్ ఇండియా అంటూ నినాదాలు చేస్తూ..ఉద్దేర ముచ్చట్లలో ఊదరగొడుతున్నారు.

??నిరుద్యోగ యువత కళ్ళు కాయలు కాసేలా చూస్తున్న కొత్త నోటిఫికేషన్ ప్రస్తావన లేదు.

??%ూ=జ% ప్రస్తావన లేదు.

??పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల ఊసేలేదు.

??స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు బడ్జెట్ లేదు, పాఠశాలల మూసివేస్తున్నారు యూనివర్సిటీ భూములు అమ్మేస్తారు.

??ఉద్యోగ నోటిఫికేషన్ లు లేవు.

??ప్రియాంక గాంధీ వచ్చి యూత్ డిక్లరేషన్ ఇచ్చారు. 125 ఏళ్ల గ్రాండ్ ఓల్డ్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా తెలంగాణ ఇక నమ్మే పరిస్థితి లేదు.

??18 నెలల నుండి పీఆర్సీ ప్రస్తావనే లేదు.

??కెసిఆర్ గారి హయాం లో ఒక దశలో ఇంత జీతాలు అవసరమా అన్న చర్చ జరిగింది. ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు ఎందరో చిరు ఉద్యోగులకు ఆత్మగౌరవం తో బ్రతికేలా జీతాలు పెంచారు.

??ఆరు నెలలవరకు మళ్ళీ %ూ=జ% అడగొద్దు అంటే ఉద్యోగులకు హక్కుగా వచ్చే పీఆర్సీ పైన కూడా ప్రభుత్వం అజమాయిషీ చెల్లించడం దారుణం.

??ఉద్యోగులు ఉద్యమం చేస్తే తెలంగాణ వచ్చింది. వాళ్ళు పెన్ డౌన్ చేస్తే నీ ప్రభుత్వాలు సుక్కలు చూశాయి.

??ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ ఉద్యోగులను సమానంగా చూడాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వమే అధికారికంగా శ్రమ దోపిడి చేస్తుంది.

??నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశం ప్రజా సమస్యలను దూరం చెయ్యడానికి జరిగినట్టు లేదు. ప్రజా వ్యతిరేకతకు కప్పిపెట్టడానికి, డెంటింగ్ చెయ్యడానికి పెట్టినట్టుంది.

??కొత్తగూడెం లో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారట! విచిత్రంగా కనిపించింది ఈ నిర్ణయం మొన్నటిదాకా సోనియమ్మ ఇచ్చింది అని సడన్ గా అప్పుడు ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధాని అని దేశ ప్రజలకు గుర్తు చేశారు.

??మొత్తం తెలంగాణ అస్తిత్వం తోని సంబంధం లేని వ్యక్తుల ఆనవాళ్ళు తెలంగాణ లో పెట్టడానికి కంకణం కట్టుకున్నారు అన్నమాట.

??మొన్న సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు, ఈ రోజు ఈ నిర్ణయం. కేవలం వాళ్ళ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం కోసమే ఈ నిర్ణయం. కానీ, తెలంగాణ యోధుల పేరు ఏదైనా పెట్టాలి.

??మొత్తానికి రాష్ట్రంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను కాక ప్రభుత్వాన్ని పట్టి పీడిస్తున్న కొన్ని సెలెక్టెడ్ సమస్యలను మాత్రం పరిశీలన చేసిల్లు.

??ఆ మంత్రివర్గమే పుచ్చు పట్టిన పందిరి గుంజతోని పందిరేసినట్టు ఉంది. వాళ్ళ నుండి ఇంతకంటే ఎక్కువ ఆశించడం కూడా వృథానే అవుతుంది.

ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు, గుండ్లపల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మహమ్మద్ రసూల్, నాయకులు బంక మల్లయ్య, కోటి అనంత రాములు, ఉద్యమకారులు కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, దరిపెల్లి వీరబాబు, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 06: మండలంలోని పతేశాపురంలో ఇందిరమ్మ ఇల్లుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశలవారీగా అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లో మంజూరవుతాయని, ఎవరు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పబ్బీర్ మియా. గాజులపాటి వీరోజ, శివరాత్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉబ్బసానికి చేప ప్రసాదంతో ఉపయోగం నిల్

## ఉబ్బస వ్యాధిగ్రస్తులకు శాస్త్రీయ వైద్యం ప్రభుత్వ కర్తవ్యం..

## జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యుల ఉద్ఘాటన..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)

ఉబ్బసానికి చేప ప్రసాదం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని, దీని వల్ల అనేక దుష్ఫలితాలు ఒనగూరుతాయని ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపప్రసాదం-ఉబ్బసానికి ముందు కాదు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్పివి గణేష్‌బాబు, కొప్పు ధనమూర్తి, గోపగాని సురేందర్ పాల్గొని ప్రసంగించారు. ఉబ్బసం అనే వ్యాధి చాలా మందికి అనాదిగా ఉందని, సాధారణంగా వేసవి కాలం నుండి వర్షాకాలానికి మారే క్రమంలో అనేక ఎలర్జీలతో పాటు శ్వాస సంబంధమైన ఎలర్జీలు కూడా వస్తుందని, ఉబ్బసం ప్రధానం గా వాయు సంబంధ కాలుష్యాల వల్ల సోకే వ్యాధి అని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల్లో తయారయ్యే మ్యూకస్ గొంతు ద్వారా తరచూ రావడం జరుగుతుందన్నారు. ఈ మ్యూకస్ లేదా తెమడను చేప తింటుందనే అపోహ ప్రల్లో నాటుకపోయిందని, దీనిని ఆసరాగా చేసుకుని అనేక ప్రాంతాల్లో చేప ప్రసాదం పేరుతో ఇవ్వడమనేది పెద్దమూఢనమ్మకంగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.మోహన్, కె.రామారావు, కోశాధికారి టి.శివన్నారాయణ, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, ఎస్వి ఆర్ పురుషోత్తమరావు, టి.రాఘవయ్య, ఆర్.శ్రీరాములు, వంజాకు లక్ష్మీ నారాయణ, డాక్టర్ సుబ్బారావు, జిల్లా నాయకులు పి.రామకృష్ణ, నామా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదు : సి.భారవి, ప్రముఖ వైద్యులు

చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు సి.భారవి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్మా అనేది దీర్ఘకాలిక వ్యాధి అని, దీనికి చేప ప్రసాదం ఇవ్వడం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదని అన్నారు. ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందించడం సరైంది కాదన్నారు. దీనిపై జెవివి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటివి విరివిగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు.

చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదు : ఎస్.వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో ఒక్క శాతమూ ఉపయోగం లేదని ప్రముఖ వైద్యులు ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదన్నారు. చేప ప్రసాదం తీసుకోవడం వల్ల ఉబ్బసం తగ్గకపోకపోవడంతో పాటు అనేక దుష్ఫలితాలు ఉంటాయన్నారు. ఆస్మాకు దీర్ఘకాలిక వైద్యం ఉందని, ప్రజలు అపోహ పడి చేప ప్రసాదం తీసుకుని అనేక దుష్పరిణామాలకు లోను కావద్దని సూచించారు.

చేప ప్రసాదంతో నష్టం : కొప్పు ధనమూర్తి, ప్రముఖ వైద్యులు

ఉబ్బస రోగులకు ఇచ్చే చేపప్రసాదంతో నష్టం వాటిల్లుతుందని ప్రముఖ వైద్యులు కొప్పు ధనమూర్తి పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధి అయిన ఆస్మాకు శాస్త్రీయత ఉన్న మందులు ఉన్నాయన్నారు. చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదన్నారు. బతికున్న చేపను నోట్లో వేయడం వల్ల అది కడుపులోకి పోకుండా ఊపిరితిత్తుల్లోకి వెళ్తే ప్రాణాలు పోయే ప్రమాదముందని అన్నారు. దీని వల్ల నష్టమే అధికమన్నారు.

చేపప్రసాదానికి శాస్త్రీయత లేదు : ఎస్పివి కిషోర్‌బాబు, ప్రముఖ వైద్యులు

చేప ప్రసాదానికి శాస్త్రీయత లేదని ప్రముఖ వైద్యులు ఎస్పివి కిషోర్ బాబు పేర్కొన్నారు. జెవివి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేప ప్రసాదం వల్ల జబ్బు తగ్గకపోగా రోగం పెరిగే అవకాశముందన్నారు. ఆస్మాకు ప్రత్యేక ముందు కనిపెట్టారని, ఇది దీర్ఘకాలిక వ్యాధి అని అన్నారు. అశాస్త్రీయమైన మందులు వాడవద్దని సూచించారు. చేపప్రసాద పంపిణీకి ప్రభుత్వం ప్రోత్సహించడం సరైంది కాదని అన్నారు.

చేపప్రసాద నష్టాలపై అవగాహన పెంచాలి: గోపగాని సురేందర్, ప్రముఖ వైద్యులు

చేప ప్రసాదం వల్ల జరిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రముఖ వైద్యులు గోపగాని సురేందర్ పేర్కొన్నారు. జెవివి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న జెవివి కార్యక్రమాల వల్ల ప్రసాదానికి వెళ్లే జనాభాను తగ్గించగలిగామన్నారు. ఇంకా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. శాస్త్రీయత లేని ప్రసాదం వినియోగించడం వల్ల అనేక దుష్ఫలితాలు కలుగుతాయన్నారు.



# ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ శానిటేషన్ విభాగం నందు .. యాజమాన్యం వైఖరి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)**

నిన్నటి రోజు నుండి శానిటేషన్ విభాగమందు పనిచేస్తున్న పేషంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ , గార్డెన్ వర్కర్స్ , శానిటేషన్ ఆయమ్మలు అందరూ కలిసి 259 మంది సమ్మెలో రెండో రోజు పాల్గొనడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుండి గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ ఆర్.ఎం.ఓ లు , కనీసం శానిటేషన్ కాంటాక్ట్ విభాగం మీద చీమకుట్టినట్టు కూడా లేకుండా తమ వైఖరితో తమ విధులు తమరు చేసుకుని వెళ్ళిపోతున్నారు.

రోజు సుమారుగా రెండు వేల మందికి ఓపీ నడుస్తున్న...... ప్రభుత్వ ఆస్పటల్ నందు అనేక ప్రాంతాల మారుమూల నుండి వస్తున్న ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకోకుండా వచ్చి ఏసి గదులకే నిమిత్తమై వారికి కేటాయించిన గవర్నమెంట్ హాస్పటల్ డైట్ నుండి భోజనాలు అల్పాహారాలు కాఫీలు తాగుకుంటూ సమయం గడుపుకుంటూ వెళ్తున్నారు తప్ప పరిష్కారం మార్గంగా ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు అని కాంటాక్ట్ కార్మికుల ఆవేదన.

ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ముగ్గురు మంత్రులు ఉన్న అతిపెద్ద ప్రభుత్వ ఆస్పటల్ లోనే ఇటువంటి దుస్థితి ఉన్నందువలన ప్రజలు స్థానిక కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నెల మే 6 7 తారీకుల్లో ధర్నాలో ఉన్నప్పుడు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా ఉన్నంత అధికారులు అయినటువంటి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జాయింట్ కలెక్టర్ అందరూ వచ్చి అప్పుడు మే నెల లో సమ్మెలో ఉన్నప్పుడు మే 16 వ తారీఖున మీ అందరి జీతాలు వేపిస్తాము అని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేశారు. కానీ ఈరోజు జూన్ ఆరో తారీకు వచ్చిన కనీసం మా యొక్క జీతాలు గురించి పట్టించుకున్న విధానము లేదు అని కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది ఒంటరి మహిళలు ఈ యొక్క పనిని నమ్ముకొని బతుకులు వెళ్లదీసుకుంటూ ఉంటున్నారు. గత మూడు నెలల నుండి కనీసం వేతనాలు ఇప్పించకుండా ఇంకా డ్యూటీలు చేయాలి లేనియెడల మీ అందరిని విధులనుండి తొలగించి కొత్త వారిని తీసుకుంటాము అని కార్మికుల పైన జూలం చేస్తున్నారు తప్ప కార్మికుల సమస్యను పరిష్కారం దిశగా ఏ మాత్రం ప్రయత్నాలు చేయటం లేదు. అధికారం చేతిలో ఉన్నందువలన శానిటేషన్ విభాగం కార్మికులు జీతాలు గురించి విధులు ఆగి నిరసన తెలిపిన మరుక్షణమే మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్మికుల్ని ఆస్పత్రికి పిలిపించి వారి చేత




పనులు చేయించుకుంటున్నారు తప్ప ఎప్పటినుండో20 , 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్య గురించి మాత్రం ఆలోచన చేయడం లేదు అని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సారి జరగబోయే ఈ సమ్మె తాడో పేడో తెలుసుకోవాలని కార్మికులు కఠినముగా కూర్చున్న యాజమాన్యం మాత్రం కనీసం కార్మికుల దగ్గరికి వచ్చి పరిష్కారం దిశగా మాట్లాడటం లాంటి కార్యక్రమాలు కూడా చేయడం లేదు.

అందుకనే కార్మికులు అందరూ ఈ నెల 09-06-2025 సోమవారం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న శానిటేషన్ కాంటాక్ట్ విభాగంలో....... పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్స్ , గార్డెన్ వర్కర్స్ , శానిటేషన్ ఆయమ్మలు , అందరూ కలిసి హైదరాబాద్ డిఎంఈ ఆఫీస్ వద్ద ఆందోళనకు సిద్ధమవుతున్నారు అని నేడుసమ్మె మద్దతుగా వచ్చినటువంటి సిఐటియు నాయకులు విక్రమ్ , విష్ణువర్ధన్ రెడ్డి , కట్టకూరి ఉపేందర్ , వెంకటరమణ , విజయమ్మ , టియు సిఐ నాయకులు రామయ్య , శ్రీను , అంబేద్కర్ , జగదీష్ , రావులమ్మ , ఎన్ సత్యవతి , హరీష్ , రేణుక , భవాని , సరళ , వసంత , జ్యోతి , సుభద్ర , అనీల్ , మహేష్ , అజారుద్దీన్ , స్నేహిత్ , శ్యాము , మహేష్ , ఉపేందర్ , షబ్బీర్ తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభను జయప్రదం చేయండి..

## గ్రంధి ప్రవీణ్ కుమార్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆదివారంనాడుకల్లూరుపట్టణం లో జరుగుతుందని మధిర రోడ్డు లోని డిఎన్ పి ఫంక్షన్ హాల్ నందు నూతన అధ్యక్షులుగా పసుమర్తి సీతాచంద్రరావు ప్రమాణ స్వీకారం చేస్తారని ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో జరిగే ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ ఉపాధ్యక్షులు గ్రంధి ప్రవీణ్ కుమార్ తెలిపారు కల్లూరులో జరిగే నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత గుప్తా జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మరి కొంతమంది ముఖ్య అతిథులు కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలియజేశారు తనకు ప్రత్యేకంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ ఉపాధ్యక్షులుగానియమించినందుకు నూతన కమిటీ వారికి గ్రంధి ప్రవీణ్ ధన్యవాదాలు తెలియజేశారు నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తానని సందర్భంగా తెలిపారు.

ఈ మహాసభలో ఖమ్మం జిల్లాలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ పాల్గొని ఆర్యవైశ్యుల యొక్క ఐక్యతను చాటాలని రాబోయే రోజుల్లో ఆర్య వైశ్యులు రాజకీయాల్లోనూ సేవారంగల్ లోను తమ యొక్క ప్రత్యేకతను చాటాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# భగవతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ భగవతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కె రవి గౌడ్ 35 జన్మదిన వేడుకలు ఎన్ టి పి సి ఏరియా కృష్ణా నగర్ శ్రీ మై కన్వెన్షన్ లో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు నడిపెల్లి సాగర్ రావు ఉల్లాల సురేష్ దేవేందర్ గౌడ్ జక్కం సత్యనారాయణ సాదుల రాంబాబు రాజు తిరుపతి తదితరులు హాజరయ్యారు. యూత్ అసోసియేషన్ ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న రవి గౌడ్ జన్మదినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని పలువురు అన్నారు. ఈ సందర్భంగా



పలువురు ఆయనకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవి గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యూత్ అసోసియేషన్ ప్రతినిధుల మధ్య స్థానిక పెద్ద మనుషుల మధ్య తన జన్మ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని రవి గౌడ్ అన్నారు.

# 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మోదీ ప్రభుత్వం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 6 అక్షరం న్యూస్:**

నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంకల్పంతో సాకారం సహా వివిధ పార్టీ కార్యక్రమాల మండల శాఖ కార్యశాల పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది మరియు వికసిత్ భారత్ సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని యావద్దేశం ప్రధానమంత్రి కి అభినందలు తెలుపుతుంది అదే విధంగా ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందిఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిడే కిషన్ బీజేపీ సీనియర్ నాయకులు తోట శ్రీధర్ ఎలగందుల సంతోష్ పురెళ్ళ దిలీప్ కొత్తకోట నాగరాజు కారుపాకల శంకర్ సముద్రాల శ్రీనివాస్ పందిళ్ళ తిరుపతి మరియు బూతు అధ్యక్షులు పాల్గొన్నారు

# యోగ ద్వారా మానసిక స్థితిగతులు తగ్గి బీపీ షుగర్ అదుపులో ఉంటాయి





ఓదెల/ పెద్దపల్లి జూన్06 (అక్షరం న్యూస్)

అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలను పరిష్కరించుకొని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పొత్కపల్లి ఆధ్వర్యంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ యోగా మన దైనందిన జీవితంలో చాలా ఉపయోగపడుతుంది రోజు యోగా చేయడం వలన మనసు స్థిరంగా ఉండటం ద్వారా మానసికరిగ్మతలు తగ్గి బీపీ షుగర్ అదుపులో ఉంటాయి నడుము నొప్పి కీలనొప్పులు సయోటిగా థైరాయిడ్ మరియు ఇతర శారీరక వ్యాధులు కూడా తగ్గుతాయి అని తెలిపినారు. ఎస్సై దీకొండ రమేష్ , పోలీస్ సిబ్బంది యోగ శిక్షకు లు అవినాష్ మరియు సిబ్బంది రాజమల్లు శ్రవంతి పాల్గొన్నారు

# వీర్లపల్లి గ్రామంలో సింగరేణి కమటీ హాల్ భూమి పూజ



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జూన్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం 14వ డివిజన్ వీర్లపల్లి గ్రామంలో మన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు శుక్రవారం వీర్లపల్లి గ్రామంలో సింగరేణి కంపెనీ కమ్యూనిటీ హాలు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్ జి టు ఎస్ ఓటు జిఎం మాలోతు రాముడు, డిజిఎం సివిల్ 7 ఎల్ఈపి మైన్ అండ్ వకీల్ పల్లి ఏజెంట్ నెహ్రూ ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్ ఆయనతో పాటు సింగరేణి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొక్కిరాల శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాయమల్లు గౌడ్ పెనుగొండ వెంకటయ్య (ఈ కమ్యూనిటీ హాల్ భూమి దాత)మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ రావు జంగ సంపత్ యాదవ్ కొత్తపల్లి రాజు సొల్లు కుమార్ గౌస్ గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# కుక్కల గూడూరులో శివాలయం ప్రారంభం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండల పరిధిలోని కుక్కలగూడూరు గ్రామంలో నూతనంగా నిర్మితమైన లిలిశివాలయం,త్రిశక్తి అమ్మవార్ల ఆలయం నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి,మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయ దర్శనం చేసుకున్నారు.వారిద్దరూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం ద్వారా గ్రామానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పడిందని, ప్రజలు శాంతి, భద్రత, ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజనులు, మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోగ లక్షణాలు లేకపోయినా పారిశుద్ధ్య సిబ్బంది ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవాలి





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు . ఈ సంధర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని సానిటరీ జవాన్ సోమేశ్వర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ శిఖర ధ్వజస్తంభ

# ప్రతిష్ట మహోత్సవం

### ... హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్ జూన్ 6 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలోని శ్రీ.శ్రీ.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ శిఖర ధ్వజస్తంభ, రాజ గోపుర జయ విజయ సహిత గరుడాళ్వార్ పునః ప్రతిష్ఠా మహోత్సవ పుష్కర కుంభాభిషేకంలో శుక్రవారం రోజున ఉదయం స్థానిక నాయకులతో ముఖ్య అతిథిగా పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట చేసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు.స్వామి వారి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సీ.జి.ఎఫ్ నిధుల ద్వారా ?40 లక్షల రూపాయలతో ఆలయ శిఖర, ధ్వజ స్తంభం రాజ గోపుర పునః ప్రారంభ పనులను ప్రారంభించిన గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు.ముందుగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారికి ఒగ్గు డోలు వాయిద్యాలతో తమ్మెల సన్నాయిలతో మరియు పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు, స్థానిక నాయకులు ఘన సాగతం పలికారు.అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు శాలువ కప్పి వేద మంత్రాలతో అర్వచనం చేసి స్వామి వారి ప్రతిమను అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, బొక్కల సంతోష్, సాగర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

### అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-06(అక్షరం న్యూస్)**

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అనిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారంముస్తాబాద్ మండలము గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి,అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి, ప్రొసిడింగ్‌లు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారుఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు.ముగ్గు పోసిన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ గత పది సంవత్సరాల్లో మాకు ఎలాంటి న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీడీవో బీరయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి మామిండ్ల ఆంజనేయులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన హెూంగార్డ్ కుమారునికి పోలీస్ అధికారులు, సిబ్బంది ఆర్థిక సహాయం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవలే రోడ్డు ప్రమాదం లో గాయపడి కోలుకుంటున్న దుర్గ్యాల తిరుపతి హెూంగార్డ్ పెద్ద కుమారుడు అయిన దుర్గ్యాల అరుణ్ నీ కరీంనగర్ సన్ రైస్ హాస్పిటల్ కి వెళ్ళి రామగుండం కమీషనరేట్ ఎం పి ఓ ఆర్ యి మల్లేశం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చి వారిలో మనోధైర్యం నింపారు. అనంతరం రామగుండం కమిషనరేట్ నందు ఎం టి వింగ్ నుండి రూ.27,500 ల రూపాయలు, మరియు ఏ ఆర్ విభాగము నుండి రూ.32,000 ల రూపాయలు, మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ గ్రూప్ నుండి సేకరించిన రూ.17,500 మరియు ఆర్ ఐ మల్లేశం వారి తరుపున రూ.3000 మొత్తంగా రూ.80,000 ఈ రోజు దుర్గ్యాల తిరుపతి రజిత కు అందజేశారు.



## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే మా ధ్యేయం

### పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి జూన్ 06 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారు మరియు కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో మెడికవర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఆఫీస్ సిబ్బందికి బిపి షుగర్ ఈసీజీ తో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనునిత్యం పెద్దపల్లి పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అనునిత్యం కష్ట పడుతున్న మా ఫ్రెంట్ లైన్ వారియర్స్ మిత్రులకు మేము ఎంత చేసిన తక్కువే వారి ఆరోగ్య భద్రత కోసమే ఈకార్యక్రమం నిర్వస్తున్నామని ఈకార్యక్రమనికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ మరియు మ్యాక్స్ విజన్ కరీంనగర్ వారికి మరియు మాకు సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు పారిశుద్ధ్య కార్మికులు మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతుల భూములకు రక్షణ కవచంలా భూ భారతి..

### రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మల్లవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం మల్లవరం గ్రామంలోని రైతు వేదిక లో జరిగిన రైతు సదస్సులో తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. భూ సమస్యలపై రైతు ల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడిగా ఉన్న భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం కానున్నాయని అన్నారు..భూ సమస్యలపై రైతులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులకు అర్థం కాని విషయాలను భూభారతి చట్టం ద్వారా ఇక్కడ ఉన్న అధికారులు స్వయంగా వారికి వివరించి తమ సమస్యలను పరిష్కారం చేస్తారని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిసిలు అధ్యక్షులు భూక్య అంజయ్య, కెపి, రైతు సోదరులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన చేసిన... మంగాపురం గ్రామ యువజన కాంగ్రెస్

### పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ తల్లాడ (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆదేశానుసారం శుక్రవారం తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇళ్లను శంకుస్థాపన చేసిన మంగాపురం గ్రామ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ అనంతరం వారికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి గుజ్జర్లపూడి చింటూ మాట్లాడుతూ మీరందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలే చెప్పింది గాని చేతుల్లో ఏ పని చేయలేదు. ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే ఆ మాట నిలబెట్టుకుంటుంది.ఇవాళ ఇందిరమ్మ ఇళ్లయితేనేమి కొత్త రేషన్ కార్డులు అయితేనేమి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అయితేనేమి నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం అయితేనేమి, ఫ్రీ బస్సు అయితేనేమి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రైతు రుణమాఫీ, సన్న ఒడ్లు కు బోనస్ ఇలాంటి అనేకమైన కార్యక్రమాలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరియు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల యొక్క ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని చింటూ గారు చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతి ఇచ్చి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ప్రతిపక్ష పార్టీ వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఇంతటి మహోన్నతమైన కార్యక్రమాలను చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద టిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని ఇప్పటికైనా సరే టిఆర్ఎస్ నాయకుల బుద్ధి మార్చుకోవాలని చింటూ చెప్పడం జరిగింది. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమం నిర్వహించిన గుజ్జర్లపూడి చింటూ కి గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ రహమాన్‌పై కేసు అప్రజాస్వామికం ముస్తాబాద్ జర్నలిస్టుల నిరసన

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-06(అక్షరం న్యూస్)**



జనం సాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్ పై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని ముస్తాబాద్ మండల జర్నలిస్టులు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు.పెద్ద ధన్వాడ లో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ప్రత్యక్షంగా రెహమాన్ ఘటనాస్థలిలో లేకపోయినా%ా% ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపేనని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమే అని,. ప్రజల నిరసన, వ్యతిరేకతను జనంసాక్షి కళ్లకు కట్టినట్లు ప్రచురించడంతోనే ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకపోతుందని ఆరోపించారు

పత్రిక ఎడిటర్‌పై వార్తా కథనాలు ప్రచురించినందుకు అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదు. ఎలాంటి పోరాటానికైనాజర్నలిస్తులు సిద్దంగా ఉన్నట్లు హెచ్చరించారుఎడిటర్‌రెహమాన్ అక్కడ ప్రత్యక్షంగా లేకపోయినప్పటికీ అతన్ని ప్రధాన నిందితుడిగా నమోదు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. వెంటనే ఈ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టు లు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు సన్మానించిన

### సంధుపట్ల అంజిరెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-06(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ సెస్ కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షులు నియమితులైన గుండారపు కృష్ణారెడ్డి ని ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహారెడ్డి , రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుంబాల మల్లారెడ్డి , కొండం రాజిరెడ్డి , కరెడ్ల తిరుమల రెడ్డి , కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ , బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా (అక్షరంన్యూస్)**

త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈద్- అల్- అదా (బక్రీద్) పండుగ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దాన ధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుంది అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకొంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలాషించారు. అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్యకుజీవన సాఫల్య పురస్కారం....



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ ఆరు పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సామాజిక కార్యకర్త డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్యకు జీవన సాఫల్య పురస్కారం దక్కింది. వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ రవీంద్రభారతిలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు...బసంతనగర్ స్కూలు విద్యార్థి దశ నుండి సేవా భావం కలిగి ఉండి.. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండే ఎవరికి ఏ ఆపద వచ్చినా హాస్పిటల్ వెళ్లిన. సహాయం చేస్తూ రక్తదానం చేస్తూ.. పోలీసు ఉద్యోగంలో చేరినప్పటి నుండి వృక్షమిత్ర అవార్డు తీసుకుని. 69 సార్లు రక్త దానం చేసి. చాలా మందితో రక్తదానం చేయించి.. మెడికల్ క్యాంపులు నిర్వహించి.. పేద విద్యార్థులకు ఫీజులు కట్టి చదివిస్తూ.. ఇప్పటికీ తన వంతుగా ఆపదలో ఉన్నవారికి బుక్స్ కు ఫీజులకు ఇప్పటికీ చెల్లిస్తూ... యోగ వాలంటీర్ గా... జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ అధ్యక్షునిగా చాలా ప్రాంతాలలో కలియతిరిగి మోటివేషన్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు మోటివేషన్.. ప్రత్యేక బహుమతుల అందించి.. వేసవికాలంలో చలివేంద్రాలు.. తన ఉద్యోగం చేస్తున్నప్పటి నుంచి గత మూడు దశాబ్దాలుగా తన సంపాదించే దాంట్లో 15% సేవా కార్యక్రమాలకువినియోగిస్తున్నారు..

## ఎల్‌ఎండి నూతన ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్ బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 06 (అక్షరం న్యూస్)**



తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా కదిరి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ అసాంఘిక కార్యక్రమాలు, జుదాం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.నేడు బక్రీద్ పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు.నూతన ఎస్సై కి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఇన్నిరోజులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్సై వివేక్ కరీంనగర్ విఆర్ ఆఫీస్ కి బదిలీపై వెళ్లారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ). జూన్ 06:**

భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని మాదారంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో జాగ్రత గా నమోదు చేయాలని సూచించారు. అనంతరం హెల్ప్ డెస్కుల పర్యవేక్షించి పలు వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబ, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐ రవిందర్ శ్రీనివాస్, సర్వేయర్ నరేష్, మల్లేష్, శారద. అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గ్రామసభ ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా (అక్షరంన్యూస్)
బడి బాటిలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ ఏన్కూర్ లో గ్రామసభ నిర్వహించడం జరిగిందని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. ఈ సమావేశంలో అంగన్వాడి , ప్రాథమిక పాఠశాలలో గల విలేజ్ రెవెన్యూ రిజిస్టర్ ఆధారంగా బడి ఈడు గల పిల్లల ఇంటికి వెళ్లి వారందరినీ వారి వయసుకు తగినట్లుగా ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకొనుటకు కృషి చేయాలని, గ్రామ సభలో పాల్గొన్న అంగన్వాడి, ఏఎన్ఎం, డాక్రా గ్రూపులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు మరియు ఉపాధ్యాయులను కోరారు. రేపటినుండి ఇంటింటా తిరిగి బడి ఈడు గల పిల్లలను పాఠశాలల్లో చేర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి

## నెన్నల మండలంలో అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు





బెల్లంపల్లి, జూన్ 06( అక్షరం న్యూస్)
నెన్నెల మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ యోగ షెడ్ లో ఆయుష్ ద్వారా నియమితులైన యోగ శిక్షకులు కాసం ప్రదీప్ కుమార్, మమత యోగ శిక్షకులచే యోగ కార్యక్రమం ను శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం యోగ తరగతులు ఆయుష్ ద్వారా నిర్మించిన యోగ షెడ్ లోజరుగుతాయని, ప్రజలు యోగాను వారి దినచర్య లో భాగంగా చేసుకుంటే దీర్ఘకాళిక రోగాలను జయించవచ్చు అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ యునాని మెడికల్ ఆఫీసర్ ప్రియాంక,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు మల్లేష్,గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, నెన్నెల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కంపెల రాజశేఖర్,స్థానికులు సాంబమూర్తి గౌడ్,శ్రీనివాస్,పెంటా గౌడ్, పిహెచ్సి సూపరేంటెడెంట్ సుశీల, ఫార్మాసిస్ట్ నారాయణ,ఆసుపత్రి సిబ్బంది మరియు పురుషోత్తం , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నియామక పత్రాలు పంపిణీ



బెల్లంపల్లి, జూన్ 06(అక్షరం న్యూస్)
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నియామక పత్రాలను బెల్లంపల్లి మండలంలో చాకపల్లి గ్రామీణులకు మాజీ జెడ్పిటిసి సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కారుకూరి రామచందర్ శుక్రవారం రోజు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సూచనల మేరకు నియామక పత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో చాకేపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కారుకురి రాంచెందర్,చాకేపల్లి సెక్రెటరీ టపాస్ కుమార్ మరియు హౌసింగ్ ఏఈ, బత్తుల రవి, ఎంబడి సురేష్ , నలిమెల కృష్ణ స్వామి, చదువుల రాజయ్య, దుర్గం రాజయ్య, కందుల సత్యనారాయణ,జునుగురుజోగయ్య, మార్త బాపు,నలిమెల తిరపతి, బియ్యాల గణేష్, మెరుగు వెంకటేష్, జంబి వెంకటి జక్కం రాజయ్య, పనాస శ్రీనివాస్, జాడినాదం,ముడిమడుగుల ప్రశాంత్, జునుగురు పోశం,గోగర్ల శేఖ ర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి ఆలయ శిఖరం ప్రతిష్ట అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న...

### తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ తల్లాడ (అక్షరంన్యూస్ )
తల్లాడ, నారాయణపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి ఆలయం పై శిఖరం ప్రతిష్ట, మరియు అన్నదానం కార్యక్రమం సారకరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పాల్గొని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మారోశయ్య యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ వీర మోహన్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా నాయకులు వాకధాని రామకృష్ణ యాదవ్, ఎనిక గణేష్ యాదవ్ తదితరులు పాల్గొని ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు అందుకున్నారు. ఇంత మంచి కార్యక్రమం చేసిన కమిటీ సభ్యులను నిర్వాహకులను అభినందించి వారి కుటుంబానికి ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



## 700 కోట్ల డ్రగ్ రాకెట్‌లో నిందితుడు.. 12 ఏళ్ల తర్వాత జైలు నుంచి రిలీజ్



చండీఘడ్: అర్జున్ అవార్డు గ్రహీత, పంజాబ్ పోలీసు శాఖలో డీఎస్పీగా చేసిన జగదీశ్ బోలా) .. 12 ఏళ్ల తర్వాత ఇవాళ పంజాబ్‌లోని భటిండా సెంట్రల్ జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. మే 21వ తేదీన పంజాబ్, హర్యానా హైకోర్టు అతనికి బెయిల్ మంజూరీ చేసింది. సుమారు 700 కోట్ల విలువైన సింథటిక్ నార్కోటిక్స్ డ్రగ్ రాకెట్‌లో జగదీశ్ నిందితుడిగా ఉన్నాడు. బోలా రిలీజైన విషయాన్ని భటిండా సెంట్రల్ జైలు సూపరిటెండెంట్ మంజిత్ సింగ్ సిద్దూ కన్ఫర్మ్ చేశాడు.కఠినమైన షరతులపై హైకోర్టు బెయిల్ ఆదేశాలు జారీ చేసింది. 5 లక్షల పూచీకత్తుపై అతనికి బెయిల్ మంజూరీ చేశారు. పాస్‌పోర్టును అతను సరెండర్ చేశారు. కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులో పాల్గోవాలని ఆదేశించారు. జైలు నుంచి రిలీజైన 15 రోజుల్లోనే అతన 100 మొక్కలను నాటాల్సి ఉంటుంది.2013 నవంబర్‌లో జగదీశ్ బోలాను అరెస్టు చేశారు. అంతర్ రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్‌లో అతన్ని ప్రధాన వ్యక్తిగా గుర్తించారు. పంజాబ్ పోలీసు శాఖ, కేంద్ర ఏజెన్సీలు అతన్ని పట్టుకున్నాయి. సుమారు 700 కోట్ల ఖరీదైన సూడోఫిడ్రైన్ లాంటి సింథటిక్ డ్రగ్స్‌ను ఆ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2019లో సీబీఐ కోర్టు అనికి 24 ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతనికి 2024లో మరో పదేళ్ల శిక్ష పడింది.ఒకప్పుడు భారతీయ రెజ్లింగ్‌లో బోలాను కింగ్ కాంగ్‌గా పిలిచేవారు. 1991 ఏషియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు.

## అన్నా యూనివర్సిటీ లైంగిక దాడి కేసులో సంచలన తీర్పు..

### దోషికి 30 ఏళ్ల జైలు శిక్ష




గతేడాది తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై లైంగిక దాడి ఘటన దేశ వ్యాప్తంగా సంచలన రేపిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దోషిగా తేలిన జ్ఞానశేఖరన్‌కు శిక్ష ఖరారు చేసింది. దోషికి 30 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ జస్టిస్ రాజలక్ష్మి తీర్పు వెలువరించారు. శిక్షతోపాటు రూ.90,000 జరిమానా కూడా విధించారు.
కాగా, గత వారం ఈ కేసును విచారించిన చెన్నైలోని మహిళా కోర్టు జ్ఞానశేఖరన్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. చార్జిషీట్‌లో పేర్కొన్న మొత్తం 11 అభియోగాల్లో అతడు దోషిగా తేలాడు.ఈ కేసు విచారణ సందర్భంగా మహిళా కోర్టు జడ్జి రాజలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని అభియోగాల్లో దోషిగా తేలినందున జ్ఞానశేఖరన్‌కు కచ్చితంగా తీవ్రమైన శిక్షపడాలని అన్నారు. అయితే జ్ఞానశేఖరన్ మాత్రం తనకు తక్కువ శిక్ష విధించాలని కోర్టును కోరాడు. తాను వృద్ధురాలైన తన తల్లితోపాటు, ఎనిమిదేళ్ల కుమార్తె బాగోగులు చూసుకోవాల్సి ఉందని, కాబట్టి తనకు తక్కువ శిక్ష విధించాలని అభ్యర్థించాడు.అన్నా యూనివర్సిటీ పరిసరాల్లో బిర్యానీ పాయింట్ నడుపుతున్న జ్ఞానశేఖరన్ గత ఏడాది డిసెంబర్‌లో 19 ఏళ్ల విద్యార్థినిపై క్యాంపస్‌లో లైంగిక దాడికి పాల్పడ్డాడు. వర్సిటీలో సెకండియర్ చదువుతున్న విద్యార్థినిపై గతేడాది డిసెంబర్ 23న ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్ వెనుకవైపు ఏకాంతంగా ఉన్న సమయంలో నిందితుడు అక్కడికి వెళ్లి వారిని వీడియో తీశాడు. బాధితురాలి స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా ఆ ఘటనను తన మొబైల్‌లో రికార్డు చేశాడు. విషయం బయటకుచెబితే వీడియో బయటపెడుతానని బ్లాక్‌మెయిల్ చేశాడు. అయినా బాధితురాలు భయపడకుండా తన స్నేహితుడితో కలిసి ఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసు అప్పట్లో సంచలనంగా మారింది. రాజకీయంగా కూడా తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వం మహిళల రక్షణలో విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే పోలీసులు ఘటనపై విచారణ జరిపి చార్జిషీట్ దాఖలు చేశారు. జ్ఞానశేఖరన్‌పై మొత్తం 11 అభియోగాలు మోపారు. అన్ని అభియోగాల్లోనూ అతడిని దోషిగా తేల్చిన మహిళా కోర్టు.. ఇవాళ శిక్ష ఖరారు చేసింది.

## 117 డ్రోన్లు, 18 నెలల ప్లానింగ్.. అద్భుతమైన ఆపరేషన్..



రష్యా- ఉక్రెయిన్ యుద్ధం తీవ్రరూపం దాల్చింది. రష్యా వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీ డ్రోన్ దాడులకు దిగింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ చేపట్టిన ఈ దాడుల్లో 40కిపైగా రష్యా మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు ధ్వంసమయ్యాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య ఇస్తాంబుల్‌లో సోమవారం శాంతి చర్చలు జరగనుండగా ఈ దాడులు జరిగాయి. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా కీలక మిలిటరీ స్థావరాలపై ఉక్రెయిన్ ఇంత భారీ స్థాయిలో దాడి జరపడం ఇదే మొదటిసారి. ఈ దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ (%గ్గవశ్రీవఅంనెఎఎ%) తాజాగా స్పందించారు. దీన్ని అద్భుతమైన ఆపరేషన్‌గా అభివర్ణించారు.తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు. మూడేళ్లకు పైబడిన యుద్ధంలో 'మా అత్యంత సుదూర ఆపరేషన్' ద్వారా 'అద్భుతమైన' ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ దాడి ప్రణాళికకు 18 నెలల సమయం పట్టినట్లు చెప్పారు. మొత్తం 117 డ్రోన్లను ఉపయోగించినట్లు వెల్లడించారు.'ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. శత్రు భూభాగంలోని సైనిక లక్ష్యాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం. ప్రత్యేకంగా ఉక్రెయిన్‌పై దాడి చేయడానికి ఉపయోగించే పరికరాలను లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేశాం. మా సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయి. ఈ దాడిలో రష్యా గణనీయమైన నష్టాన్ని చవిచూసింది. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే. ఆపరేషన్? ప్రణాళిక కోసం ఏడాదిన్నర సమయం పట్టింది. ప్లాన్ చేసిన ప్రకారంగానే రష్యాపై ఈ ఆపరేషన్‌ను అమలు చేశాం. ఇది పూర్తిగా ప్రత్యేకమైన ఆపరేషన్ అని నేను ఖచ్చితంగా చెబుతా.ఈ దాడిలో 117 డ్రోన్లను వినియోగించాం. వైమానిక స్థావరాల్లోని 34 శాతం వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి వాహక నౌకలను ధ్వంసం చేశాం. మా దాడిలో రష్యాకు భారీ నష్టం వాటిల్లింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ ఆపరేషన్? గురించి బహిరంగంగా చెప్పడం. మేం ఆపరేషన్? చేపట్టిన ఆఫీస్, రష్యన్? భూభాగంలోని ఎఫ్ఎస్‌బీ కార్యలయానికి పక్కనే ఉంది. ఇక ఈ దాడికి సాయం చేసిన వారిని ఆపరేషన్‌కు ముందు రష్యా నుంచి తీసుకొచ్చాం. వారు ఇప్పుడు సురక్షితంగా ఉన్నారు. ఏడాదిన్నర శ్రమ ఫలించినందుకు సంతృప్తిగా ఉంది. మేం ఈ దాడులను కొనసాగిస్తాం' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

## నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల, నా తెలంగాణ కోటి రతనాల వీణ ..



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఏర్పడి నేటితో 11 యేళ్లు పూర్తి చేసుకొని 12వ యేట అడుగుపెట్టింది. మన దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ తర్వాత మనదేశంలో కొత్తగా మరే రాష్ట్రం ఏర్పడలేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజునే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం మనకు తెలిసిందే. అయితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు తన శుభాకాంక్షలను తెలియజేస్తూ.. "తెలంగాణ నా ఉద్యమానికి పునాది" అని పేర్కొంటూ రాష్ట్ర ప్రజల మనసులను గెలుచుకున్నారు. ఆయన తన ట్వీట్‌లో జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల, నాకు పునర్జన్మను ఇచ్చిన నేల, నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా, విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని రంగాలలో సంక్షేమాభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక దశాబ్దాల కాలపు కొట్లాటకు, నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు.సుదీర్ఘ స్వప్నం.. సాకారమైన సుదినం నేడు.'తెలంగాణ వచ్చుడో ..కేసీఆర్ సచ్చుడో..కేసీఆర్ శవయాత్రో..తెలంగాణ జైత్రయాత్రో' అంటూ నినదించిన కేసీఆర్ గారు గమ్యాన్ని ముద్దాడే వరకు విశ్రమించలేదు. సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ..రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని హరీష్ రావు రాసుకొచ్చారు.

# పనీర్ గోల్కొండ







ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి.

పనీర్ గోల్కొండ

కావాలసిన పదార్థాలు: పనీర్- 500 గ్రాములు(2 ఇంచ్ క్యూబ్స్‌గా కట్ చేసుకోవాలి), పచ్చిమిర్చి పేస్ట్- 1 టీస్పూన్(సుమారు ఆరేడు పచ్చిమిర్చి తీసుకుంటే సరి), అల్లం, వెల్లుల్లి పేస్ట్- 1 టీస్పూన్, నిమ్మరసం- 1 టీస్పూన్, గరం మసాలా పౌడర్- 1 టీస్పూన్, పెరుగు- అరకప్పు, తాజా కొత్తిమీర ఆకులు- అరకప్పు, ఉప్పు- రుచికి తగినంత, క్రీమ్- గార్నిషకోసం, వెన్న- గార్నిషింగ్‌కి సరిపడ

తయారీ విధానం: ప్యాన్‌లో పనీర్ క్యూబ్స్ వేసి అందులోకి పచ్చిమిర్చి పేస్ట్, అల్లం-వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, గరం మసాలా పౌడర్, కొత్తిమీర, పెరుగు, ఉప్పు కలిపి మారినేట్ చేసుకోవాలి. మిశ్రమం అంతా పట్టేంత వరకూ ఉంచి వీటిని స్కీవెర్స్‌కి గుచ్చాలి. వీటిని మట్టి ఓవెన్ మీద కుక్ చేయాలి. ఆ తర్వాత పన్నీర్ ముక్కలను వెన్న తర్వాత క్రీమ్‌తో బ్రష్ చేయాలి. చపాతిలోకి తినొచ్చు. లేదా స్నాక్‌లా పనీర్ ముక్కలను లాగించేయచ్చు.

# సుప్పులు - చక్కిలాలు



శ్రీకాకుళం ప్రాంతంలో చక్కిలాల్ని సుప్పులు అంటారని బూదరాజు రాధాకృష్ణ రాశారు. బహుశా చుట్టులు అనే అర్థంలో ఈ సుప్పులు ఏర్పడి ఉండొచ్చు.చక్కిలాలు, జంతికలు జంటకవుల్లాంటివి."తనకుగల్గు పెక్కు తప్పులు నుండగా/ ఓగు నేర మెంచు నొరులగాంచి /చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు" అని వేమన పద్యం ప్రసిద్ధమే! చక్కిలానికి వంపులున్నాయని జంతిక నవ్విందిట. ఒక ప్రాంతం మాండలికాన్ని ఇంకో ప్రాంతం వారు హేళన చేయటం లాంటిదే ఇది. తమ మాండలికాల్ని రచయితలు సందర్భానుసారం ప్రయోగిస్తుంటే, ఇతర ప్రాంతీయులకూ అవి తెలుస్తాయి. తద్వారా భాషా గౌరవం పెరుగుతుంది.%"చక్కిల మనఁగను శష్కులి విలసిల్లు" - చక్కిలం అంటే, పిండి మెలిపెట్టి చేసే భక్ష్య విశేషం అని, దీన్ని సంస్కృతంలో శష్కులి అంటారని, సారెసత్తులు, జంతికలు, మణుగుబూలు ఒకటే నని అచ్చతెలుగు కోశం పేర్కొంది. ఈ శష్కులినే 'చక్కిలాల గిద్ద'లనే యంత్రంలో పెట్టి వత్తితే అవి జంతికలు. 'యంత్రిక' ప్రాకృత భాషలో 'జంతి ఆ' తెలుగు లో జంతిక అయ్యిందన్నారు పండితులు.

శ్రీనాథుడు హరవిలాసంలో "...కుడుములు లడ్డువంబులు చక్కిలాలు మోరుండలు ఖండంబు చలిమిడీ మండపప్పు" అంటూ చక్కిలాల్ని ప్రస్తావించాడు. గుండ్రంగా చేత్తో మెలితిప్పి చుడతారు కాబట్టి చక్రాలు - చక్కిలాలు సక్కిలాలు సకినాలుగా ఇవి తెలుగునాట ప్రసిద్ధి పొందాయి. సకినాల తయారీకి తెలంగాణాలో ప్రత్యేకత ఉంది. బియ్యప్పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి ముద్దగా చేస్తారు. కొద్దిగా పిండిని చేతుల్లోకి తీసుకొని నేర్పుగా గుండ్రంగా చుడతారు. "అరిశలు గాజాగాయలు చంద్రకాంతలూ - జంతిక చుట్టులు - జవుటులప్పాలూ - జిల్లెడగాయలూ - వల్లంకి మడుపులూ - కల కండ బూరెలూ - కజ్జముండ్రాళ్లూ" అంటూ 1910లో శ్రీ త్యాడ పూషవాడ్వీరవ భూవల్లభ కవి 'వెంకటేశ్వర పద ప్రార్థన' గ్రంథంలో స్వామికి పెట్టే నైవేద్యాలు అనేకం ప్రస్తావిం చాడు. ఇందులో జంతిక చుట్టులతో పాటు 'వల్లంకి మడుపు'ల్ని ప్రస్తావించాడు. చేత్తో వంకీలుగా చుట్టి తయారు చేసే సకినాలే ఇవి కావచ్చు. సకినాలు చుట్టే కళలో నేర్పరులకు తెలంగాణా సమాజంలో గౌరవం ఉంది.జంతికలు వత్తే గిద్దల్ని కారాచాచ, కారాల చిట్టి, కారాసు, పూసగొట్టం, మడుగు బూల గిద్దె, మునుగుబుల్లు చిట్లు, మురుకు అచ్చు, లంక శేగుల పీట, వాంపొళ్లు, సేవుపీట, సొండిగల అచ్చు, సొలిగ ఇలా పిలుస్తారు. ఈ పేర్లను బట్టి చక్కిలాలను కారంచుట్లు, కారప్పూస, మడుగుబూలు, మునుగుబూలు, లంకశేగులు, వాంపొళ్లు, సొండిగలు, సేవెలు, సోలిగలు ఇలా పిలుస్తారని అర్థం అవుతోంది. ఈ తెలుగు పేర్లన్నీ అదృశ్యం అయ్యాయంటే, ఆ మేరకు భాష మరణించిందని అర్థం.చక్కిలాలు లేదా జంతికల ముక్కల్ని కారాలు, కారాసులు, మురుకులు అంటారు. తెలుగులో 'మురు' అంటే తునక. ఈ మురుకులకు బెల్లం పాకం పట్టిస్తే మనో హరాలు అనీ, ముద్దగా చేస్తే పూసమిఠాయి అనీ, లడ్డూ కడితే పూసలడ్డూ అనీ పిలుస్తారు.

"మెఱసి యట్టుగ మీఁది చక్కిలాలు వెఱఁజి కైకొనె వీఁడె కదె / కఱమి కఱమి మనలు గంపల నురుగులు యెఱిఁగి దొంగెలెయాతఁడె కదవె" అనీ, "చక్కిలాలు నురుగులు జలజల రాలగాను / వుక్కుమీరి కొట్టి గృష్ణుడుట్లెల్లాను" అనీ అన్నమయ్య చక్కిలాల్ని ప్రస్తావించాడు. అన్నమయ్య కుమారుడు పెదతిరుమలయ్య "సతుల పెద్ద కొప్పులు చక్కిలాల గంప"లన్నాడు. చక్కిలాలు, సకినాలు, సుప్పులు మూడు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, మన హస్తకళా నైపుణ్యానికి చిహ్నంగా ఉంటే, జంతికలు యాంత్రిక కళానైపుణ్యానికి చిహ్నంగా మొత్తం తెలుగు జాతికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

# గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా..

## గుడ్లతో యూనిక్ రెసిపీస్..



కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి, తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.



# నెయ్యిలో వేయించి తింటే రోగాలు మాయం..

నెయ్యిలో వేయించిన మెంతికూరను పాలలో కలిపి తీసుకుంటే పోషకాహారం పెరుగుతుంది. దీన్ని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అవేంటో తెలుసుకుందాం..పాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరూ రోజుకు ఒక గ్లాసు పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. పాలను ఎక్కువగా ఉదయం తీసుకుంటారు. అల్పాహారంతో పాటు పాలు తాగడం వల్ల రోజంతా మీ శరీరానికి శక్తి లభిస్తుంది. అయితే, ఈ పాలలో నెయ్యిలో వేయించిన మెంతికూర కలిపి తీసుకుంటే పోషకాహారం మరింత పెరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయమవుతాయి.మెంతికూరను నెయ్యిలో వేయించి పాలతో కలిపి తీసుకుంటే మలబద్ధకం తొలగిపోతుంది. అంతేకాకుండా ఇది వాపును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెంతికూరను నెయ్యి, పాలలో వేయించి ఖాళీ కడుపుతో తింటే బరువు తగ్గుతారు. ఉదయాన్నే వీటిని తీసుకోవడం వల్ల గంటల తరబడి పొట్ట నిండుగా ఉంటుంది కాబట్టి రోజంతా మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది.మెంతికూరలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది బ్లడ్ షుగర్ ని నియంత్రిస్తుంది. ఈ కాంబినేషన్ డయాబెటిక్ పేషెంట్లకు చాలా మేలు చేస్తుంది. మెంతికూర వల్ల చర్మం దృఢంగా ఉండి జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. పాలు, మెంతికూరల కలయిక చర్మానికి పోషణనిచ్చి పొడిబారకుండా చేస్తుంది.మెంతులు కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. నెయ్యిలో వేయించిన పెసరపప్పును పాలతో కలిపి తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. మెంతులు ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %దీ%6 వంటి పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ మిశ్రమాన్ని తాగడం వల్ల చర్మం, జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.



# వంకాయ కొత్తిమీర కారం కూర

వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

వంకాయ కొత్తిమీర కారం కూర

కావలసిన పదార్థాలు: వంకాయలు లేతవి- ఎనిమిది, కొత్తిమీర- ఓ కట్ట, పచ్చిమిర్చి- 8, పసుపు- చిటికెడు, నూనె, ఉప్పు- తగినంత.

**తయారుచేసే విధానం:** వంకాయల్ని గుత్తులుగా కట్ చేసి ఉప్పు వేసిన నీళ్లలో వెయ్యాలి. కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి కలిపి మెత్తగా నూరుకోవాలి. వంకాయగుత్తుల్లో ఈ కొత్తిమీర కారం నిండుగా కూరి పక్కన పెట్టుకోవాలి. ఓ పాన్‌లో నూనెవేసి కాగాక ఒక్కో వంకాయని వేసి సన్నని సెగమీద మగ్గనివ్వాలి. ఈ కూర చల్లారితే చాలా రుచిగా ఉంటుంది.

# హైదరాబాదీ చికెన్ గ్రేవీ



కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

హైదరాబాదీ చికెన్ గ్రేవీ

కావలసిన పదార్థాలు: చికెన్ - 1.25 కేజీలు, నిమ్మరసం - ఒక టేబుల్ స్పూను, ఉప్పు - రుచికి, కారం - 1.5 టేబుల్ స్పూన్లు, పసుపు - ఒక టీ స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - 2 టేబుల్ స్పూన్లు, పెరుగు - ఒక కప్పు, నూనె - పావు కప్పు, సాజీరా - అరటీ స్పూను, యాలకులు - 4, లవంగాలు - 5, దాల్చిన చెక్క - రెండంగుళాలు, నూనెలో వేగించిన ఉల్లితరుగు - అరకప్పు, మిరియాల పొడి - ఒక టీ స్పూను, కొత్తిమీర - గుప్పెడు, పచ్చిమిర్చి -

తయారుచేసే విధానం: శుభ్రం చేసిన చికెన్‌లో నిమ్మరసం, ఉప్పు, కారం, పసుపు, అల్లం వెల్లుల్లి, పెరుగు (పుల్లగా ఉండరాదు) వేసి బాగా కలిపి కనీసం రెండు గంటలు పక్కనుంచాలి. తర్వాత కడాయిలో నూనె వేసి సాజీరా, యాలకులు, లవంగాలు, చెక్క వేగించి చికెన్ కలిపి రెండు నిమిషాల తర్వాత అరకప్పు నీరు పోసి మూతపెట్టి మీడియం మంటపై చికెన్ 80 శాతం ఉడికించాలి. తర్వాత ఉల్లితరుగు కలిపి మరో 10 నిమిషాలు ఉంచాలి. ఇప్పుడు మిరియాల పొడి, కొత్తిమీర, పచ్చిమిర్చి చీలికలు వేసి గ్రేవీ పూర్తిగా చిక్కబడిన తర్వాత దించి సర్వ్ చేయాలి. అటు బగారా రైస్, ఇటు చపాతీల్లోకి కూడా ఈ గ్రేవీ చాలా బాగుంటుంది.

# కులగణనపై తాత్సారం తగదు..

- **తక్షణమే కులగణన చేపట్టి బిజెపి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**
- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్.**



కరీంనగర్/ చిగురుమామిడి జూన్ 5, అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జనగణనలో కులగణన చేపట్టే ప్రక్రియను మార్చి 2027 సంవత్సరానికి వాయిదా వేయడం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అభిప్రాయ పడ్డారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ పోరాటాలకు స్పందించి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి పార్టీ ఆలస్యంగానైనా కులగణన చేపడతామని ప్రకటించడం హర్షనీయమని, ఆహ్వానించదగ్గ విషయమన్నారు. కానీ కులగణన చేపట్టే కార్యక్రమాన్ని మార్చి 2027 వాయిదా వేయడం పట్ల పలు అనుమానాలకు, సందేహాలకు తావిస్తుందన్నారు. ఈ అనుమానలాన్నింటిని నివృత్తి చేయాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వానిదని ఆయన అన్నారు. బిజెపి పార్టీ తమకు అనుకూలమైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ బిల్లు, వక్ఫ్ బోర్డు బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులాంటివి ఎలాంటి కాల పరిమితి లేకుండా అనతి కాలంలోనే పార్లమెంట్లో ఆమోదించారన్నారు. అలాంటిది కులగణనను రెండు సంవత్సరాల కాలం పాటు వాయిదా వేయడంలో ఆంతర్యమేమిటో అర్ధంకాని అంశమన్నారు. రెండేళ్ల తర్వాత చేపట్టే కులగణనకు ఇప్పుడు షెడ్యూల్ విడుదల చేయడం బిజెపి పార్టీ రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తుందనడములో ఎలాంటి సందేహం లేదన్నారు. బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రాలు బీహార్, ఉత్తరప్రదేశ్ తమిళనాడులలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ ప్రయోజనాల కోసమే కులగణన ప్రకటన చేశారనేది బీసీ సమాజానికి అర్థమవుతుందన్నారు. మీ పార్టీ ప్రయోజనాలు ఎలా ఉన్నప్పటికీ బీసీల సంక్షేమం పట్ల అభివృద్ధి పట్ల నిజమైన ప్రేమ ఉన్నట్లయితే తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42 % రిజర్వేషన్ల బిల్లు తమిళనాడు తరహా 9వ షెడ్యూల్లో చేర్చి తక్షణమే ఆమోదిస్తూ చట్ట రూపంలోకి తేవాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు ప్రత్యేక కమిషన్ వేసి పేదరికం ఆధారంగా ఈడబ్ల్యూఎస్ లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. మహిళా బిల్లు 33 శాతములో బీసీ మహిళలకు సబ్ కోట ఏర్పాటు చేయాలన్నారు. సమగ్ర కులగణన కోసం మరియు ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి ఆరు నెలలలోపే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను ఓట్ల కోసం, సీట్ల కోసం వాడుకోవాలని చూస్తే ఉపేక్షించేది లేదని, వచ్చే నెలలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యములో తగిన కార్యాచరణతో ప్రజాస్వామ్య పద్దతిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశములో బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్, నాయకులు గంగుల లింగం కుమార్, చౌదరి రాజేశం, కక్కెర్ల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)ఖమ్మం: భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వేణు ను ఆదేశించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి చూసి... డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వేణు ను ఆదేశించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లి పోలీస్ స్టేషన్ గంధం అపార్ట్మెంట్ ప్రాంతాలలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మున్సిపల్ కమిషనర్ వేణు పర్యటించారు. డ్రైనేజీ కాలువలు అస్తవ్యస్తంగా ఉండటంతో స్థానికులు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. స్థానికులు సమస్యలు విన్న ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో కలిసి బ్రాహ్మణపల్లి గంధం టవర్స్ తాసిల్దార్ కార్యాలయం ఆర్టీవో కార్యాలయం ఎదురుగా పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో డ్రైనేజీ లను పరిశీలించారు. డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితి చూసి డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ వేణు ను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ సిబ్బందిని కోరారు. మున్సిపాలిటీలో ఉన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సర కాలంగా గంధం టవర్స్ ఎదురుగా ప్రధాన రహదారిపై నుండి మురుగునీరు ప్రవహించడం వలన ప్రధాన రహదారిపై వెళ్తున్న



ప్రయాణికులకు మురుగునీరు దుర్వాసనతో ఇబ్బందులు గురవుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని కొత్త డ్రైనేజీ నిర్మించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జయపాల్ కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, పమ్మి అశోక్, చెరుకూరి చలపతి, పనితి శ్రీను, మద్దినేని రామారావు మున్సిపాలిటీ సిబ్బంది మండల అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరికి సన్మానం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 06:

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరిని జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు. దీంతో శుక్రవారం రఘునాథపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాశం యాదగిరిని శాలువాతో ఘనంగా సన్మానించారు, అనంతరం ఆయన పాత్రికేయులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాసగోని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ఇమ్మడి శెట్టి శివరాం, పాత్రికేయులు మేకల రవీంధర్, పుల్ల రవి. ఏండీ దస్తగిరి,ఆకుల మహేష్, రాసమల్ల రాజు, దుబ్బాక అజీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కుల గణనకు కేంద్ర ప్రభుత్వం అమోదించడం హర్షణీయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్06:దేశంలో కుల గణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయడం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. పదకొండేళ్ల నరేంద్ర మోదీ పాలనలో అమృత సం కల్పంతో సాకారం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనలో భారత్ బలమైన ఆర్థిక శక్తిగా అవతరించిందని అన్నారు. సమావేశంలో బీజేపీ మ %శీ% డల అధ్యకుడు పుప్పాల వేణుకుమార్, సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, కావటి ముత్యాలు,వల్లాల ఉపేందర్. తిర మల్ ప్రసాద్, ఉడుత రంజిత్, రామచంద్రం, చందర్ నాయక్, రాజ్ కుమార్, అఖిల్, చెవ్వ రాజు, రజనీకాంత్, ప్రదీప్, శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ వాస్తవ్యులు యెనిగళ్ళ నీలకంఠేశ్వరరావు-లక్ష్మీ ప్రసూన ల కుమారుడు మోహన్ చైతన్య వివాహం, ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం వాస్తవ్యులు కుతుంబాక వెంకటరమణ-కవితల కుమార్తె వర్ష తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ శుక్రవారం మియాపూర్‌లోని ఓ ప్రైవేట్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమారుడు బావ దేవభక్తిని నవీన్, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, దుద్దుకూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ల కోసం ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో యూనిఫామ్ క్లాత్‌ల అందజేత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6( అక్షరంన్యూస్)

ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని.. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. జూనియర్ లాయర్లు, న్యాయవాదుల కోసం యూనిఫాం క్లాత్ ను సిద్ధం చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కొక్కరికీ రెండు జతల చొప్పున యూనిఫామ్ క్లాత్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో.. న్యాయవాద సొసైటీ బాధ్యులు కే.రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం, అశ్వారావుపేట, సత్తుపల్లి, మధిర ప్రాంతాల లాయర్లు, జూనియర్లకు ఒక్కొక్కరికీ రెండు జతలు చొప్పున అందజేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండోర్ లో జరిగిన జాతీయ విద్యా శాఖ కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి








ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6( అక్షరంన్యూస్)

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో గురువారం జరిగిన జాతీయ విద్యాశాఖ పరిధిలోని కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి ఆ కమిటీ సభ్యులైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఎంపీ డాక్టర్ ప్రభ మల్లికార్జున్, రంజిత్ రంజన్ తో కలిసి చర్చించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పాల్గొన్న ఈ సదస్సులో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల విద్య, ఉన్నత విద్య లలో మాతృ భాషల ప్రాధాన్యం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా.. సంబంధిత కమిటీకి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందేలా.. మన బోధనా విధానం ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# మదన్ లాల్ సేవలు మరువలేనివి..








- వైరా రింగ్ రోడ్ సెంటర్లో మదన్ లాల్ సంతాప సభ ..
- పాల్గొన్న కొండబాల కోటేశ్వరరావు కూరాకుల నాగభూషణం ..
- కన్నీటి పర్యంతమైన నాయకులు ..
- సంతాప సందర్భంగా బస్టాండ్ లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మాజీ శాసనసభ్యులు వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ మదన్ లాల్ అకాల మరణంతో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన వైరా రింగ్ రోడ్ సెంటర్లోని ఇండోర్ స్టేడియం ఆవరణలో సంతాప సభను ఏర్పాటు చేశారు ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కూరగాయల నాగభూషణం తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం జరిగిన సంతాప సభ లో కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజకీయాల పట్ల ఆకర్షితుడై ఎంపీటీసీ నుంచి సర్పంచ్ గా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలలో అనునిత్యం ప్రతిపక్షం గాని అధికారపక్షం గాని తనదైన శైలిలో పనిచేశారని వైర నియోజకవర్గంలో అభివృద్ధి అంటేనే మదన్లాలని గుర్తు చేశారని అన్నారు మరణం తర్వాత కూడా ఆయన సంతాప సభలను వైరా నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించడం అభిమానుల అభిమానిని అభిమానులను సంపాదించుకోవడం కూడా చాలా అరుదని అన్నారు వైరా నియోజకవర్గంలో మళ్లీ ఇలాంటి నాయకుడు పుట్టడం అరుదని కొండ బాల అన్నారు ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీ నాయకులు సిపిఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్య వీరభద్రం వైరా మాజీ ఎంపీపీలు కట్ట కృష్ణార్జునరావ్ బొంతు సమత వైరా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు కామినేని శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ మాజీకౌన్సిలర్లు మాదినేని సునీత దారిలి పవిత్ర కుమారి తడికమల నాగేశ్వరరావు వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి కారుకొండ బోసు పారుపల్లి నాగం గుజ్జర్లపూడి దేవరాజ్ వీరబాబు యాదవ్ పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## చందా వారి వివాహ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్) హైదరాబాద్: ఎల్.బి. నగర్, రాక్ టౌన్ రెసిడెన్స్ కాలనీ నందు జరిగినటువంటిచందా రాదిక, రమేష్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధువరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

కరీంనగర్/ చిగురుమామిడి /జూన్ 7 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పట్టాల విషయంలో కొంతమంది నాయకులు, అధికారులతో కుమ్మక్కయ్యి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యాయ్యి స్థానిక ఎంపిడివో కార్యాలయానికి ముట్టడించారు. అనంతరం కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో కలిసి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. అలాగే రాజీవ్ యువ వికాస



విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారు అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్,ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోముగిసిన యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు

- మండలంలో 197.93 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు
- 2631 క్వింటాళ్ల సన్న ధాన్యం కొనుగోలు
- సెర్ప్ ఏపిఎం సారయ్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 06: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) డిఆర్డిఎ-నవ భారతి మండల సమాఖ్య, వ మండలంలోని గ్రామ సమైఖ్య సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు ముగిశాయి. మండలంలో ఏర్పాటు చేసిన 22 కొనుగోలు కేంద్రాలలో 3884 మంది రైతుల నుండి 197.98 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రూ.45.91 కోట్లను రైతుల ఖాతాలో జమ చేశారు. అలాగే 70 మంది రైతుల నుండి 2631 క్వింటాళ్ల సన్న ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.13.15 లక్షల బోనస్సు చెల్లించారు. 358 మంది హమాలీలు పని చేసి రూ.89 లక్షలు లబ్ది పొందారు.కొన గోలు కేంద్రాలలో 110 మంది మహిళ కూలీలు ఉపాధి పొందగా, గ్రామ మహిళ సంఘాల ద్వారా 125 మంది మహిళలు నిర్వాహకులుగా పాల్గొని ఉపాధి పొందారు.కొనుగోళ్లు విజయవంతం కావడానికి సహకరించిన వారందరికి కె.సారయ్య, ఐకేపి ఏపిఎం కృతజ్ఞతలు తెలిపారు, ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం నుండి చివరి వరకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కారం చూపుతూ సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన తహసీల్దార్ మోహిన్, సివిల్ సప్లయ్ డిటీ శ్రీనివాస్ తదితర అధికారులకు ప్రత్యేక కృ తజ్ఞతలు. రెండు నెలల పాటు కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించిన సీసీలు రేనావతి, భాగ్యలక్ష్మి, సరోజన, ఉమ, సంపత్, ఎల్లస్వామికి అబినందనలు తెలిపారు

## మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై దాచాపురం, గరికపాడు గ్రామాలలో జరిగిన సన్నాహక...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6/ వైరా ( అక్షరంన్యూస్)

వైరా మండలంలో వైరా మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై దాచాపురం, గరికపాడు గ్రామాలలో జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంపై జరిగిన సమావేశాలలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లోపాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులకు పార్టీ నిర్మాణం పై పలు సూచనలు పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త కంకణ భద్రత పనిచేయాలని ఇప్పుడు పార్టీ నిర్మాణంలో గ్రామస్థాయి నుంచి బూతు స్థాయిలో గ్రామ శాఖ అధ్యక్షులు నియమించే ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క గ్రామ శాఖ అధ్యక్షుడు ఆ గ్రామం నుంచి పార్టీ బలోపేతానికి అక్కడినుంచి అక్కడున్న గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కార దిశగా పనిచేసే పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను పార్టీకి దగ్గర చేయాలని గ్రామ శాఖ నాయకులకు వివరించారు..ఈ కార్యక్రమంలో వీరితో పాటు %భూజజ% కార్యదర్శి నూతి సత్యనారాయణ గారు, మాజి రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ గారు, మాజి వైరా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దొడ్డా పుల్లయ్య గారు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం,మచ్చా బుజ్జి, పొట్టపల్లి శ్రీను, మూడుముంతల గంగరాజు యాదవ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్,శ్రీరామినేని తిరుపతిరావు, పాలేటి నరసింహారావు,పెద్దప్రోలు లక్ష్మయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులు శీలం నాగిరెడ్డి, కర్నాటి కృష్ణారెడ్డి, గూడూరి రామశేషి రెడ్డి, సామల వెంకటరెడ్డి,వేమిరెడ్డి పిచ్చిరెడ్డి, అయిలూరి కృష్ణారెడ్డి, శీలం సురేంద్ర రెడ్డి, గోసు రాధాకృష్ణ,విజయరావు,రాంబాబు, గుడిపూడి రామకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పొంగులేటి అనుచరులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (అక్షరంన్యూస్)

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు వారి అనుచరులైన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ,డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునాధ్ యాదవ్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలిశారు .

## అమితాబ్ సినిమాలే మన హీరోలను నిలబెట్టాయ్..

**ఆనాటి తెలుగు రీమేక్‌లపై ఆర్జీవీ సంచలన కామెంట్స్**



ఆర్జీవీ ఎప్పటికప్పుడు ఏదో ఒక సంచలన కామెంట్స్ చేస్తూనే ఉంటారు. అది ఎంత పెద్ద వివాదం అయినా ఆయన పెద్దగా పట్టించుకోరు. మరోసారి అలాంటి కామెంట్స్ చేశారు. తాజాగా ఆయన ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఇందులో మాట్లాడుతూ.. ఇప్పుడు బాలీవుడ్ ఇండస్ట్రీ పడిపోయింది. మన సినిమాలను వాళ్లు కాపీ కొడుతున్నారు. కానీ ఒకప్పుడు బిగ్ బీ సినిమాలే మన సౌత్‌కు స్ఫూర్తిగా ఉండేవి. అమితాబ్ బచ్చన్ సినిమాలను మన వాళ్లు కాపీ కొట్టేవారు. అప్పట్లో చిరంజీవి, రజినీకాంత్, ఎన్టీరామారావు, ఏఎన్నార్ బిగ్ బీ సినిమాలను రీమేక్ చేసేవాళ్లు. అలా చేయడం వల్లే ఇక్కడ హిట్లు కొట్టి స్టార్ హీరోలు అయ్యారు. బిగ్ బీ వల్లే మన వాళ్లు ఇక్కడ అభిమానులకు దేవుళ్లు అయ్యారు. కానీ 1990లో అమితాబ్ కొంత బ్రేక్ తీసుకోవడం వల్ల మనవాళ్లు అదే మాస్ సినిమాలు తీస్తూ వచ్చారు. చాలా వరకు బిగ్ బీ వల్లే మన సౌత్ లో సినిమా ఇండస్ట్రీక్రి ఆదరణ పెరిగింది. కానీ ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. ఇప్పుడు బాలీవుడ్ చాలా పడిపోయింది. మన సినిమాలు అక్కడ రీమేక్ అవుతూ మంచి హిట్ కొడుతున్నాయి. పరిస్థితి ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక్కోసారి ఒక్కో ఇండస్ట్రీ టైమ్ నడుస్తుందని వ్యాఖ్యానించాడు. జంజీర్ మొదలు ముఖద్దర్ కా సికిందర్ వరకు అనేక సినిమాలు తెలుగులో రీమేక్ చేశారు.

## వైవాహిక బంధంలోకి నటుడు అఖిల్

**8న అన్నపూర్ణలో వివాహ విందు**



తన బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెప్పేశారు నటుడు అఖిల్ అక్కినేని. శుక్రవారం తెల్లవారుజామున ఆయన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియురాలు జైనబ్ రవ్జీతో ఆయన వివాహం వేడుకగా జరిగింది. హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వివాహ వేడుకకు కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు, చిరంజీవి కుటుంబం, రాజమౌళి తనయుడు కార్తికేయ, దర్శకుడు ప్రశాంత్ నీల్, నటుడు శర్వానంద్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జూన్ 8న రిసెప్షన్ జరగనుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనున్న ఈ వివాహ విందుకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. దిల్లీకి చెందిన జైనబ్ థియేటర్ ఆర్టిస్ట్ మాత్రమే కాదు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ కూడా. ఇండియాలోనే కాదు దుబాయ్, లండన్‌లోనూ ఆర్టిస్ట్‌గా ఆమె రాణించారు. రెండేళ్ల క్రితం అఖిల్‌తో మొదలైన పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల అంగీకారంతో ఒక్కటయ్యారు. జైనబ్ తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా స్నేహబంధం ఉంది. అంతకుముందు అఖిల్ ఎంగేజ్మెంట్ జరిగినా పెళ్లి దగ్గర ఆగిపోయింది.



# రామాయణ్ కోసం కష్టపడుతున్న రణ్‌బీర్

యానిమల్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ 'రామాయణ్' కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. దంగల్ దర్శకుడు నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం రణబీర్ ఇప్పటికే చాలా కష్టపడుతున్నట్లు- తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో రణ్‌బీర్ రాముడి పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. దీనికోసం రణ్‌బీర్ క్లీన్ షేవ్‌తో దర్శనమిచ్చాడు. సంజయ్ లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' సినిమా కోసం మీసాలతో కనిపించిన రణ్‌బీర్ తాజాగా రామాయణ్ కోసం క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో సౌత్ స్టార్ యష్



రావణుడుగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నట్లు- సమాచారం. ప్రస్తుతం ముంబైలోని ఫిలింసిటీలో 'రామాయణ్' కీలక సన్నివేశాల షూటింగ్ జరుగుతున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయనున్నట్లు- చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో సన్నీ డియోల్ హనుమాన్‌గా, లారా దత్తా -కై-కేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా కనిపించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. అలాగే, కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనున్నట్లు- సమాచారం.

## బాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్..హవా చాటుతున్న సౌత్ డైరెక్టర్లు

బాలీవుడ్ ఇండస్ట్రీ తీవ్ర సంక్షోభంలో ఉంది. పెద్ద హిట్ వచ్చి చాలా రోజులు అవుతోంది. ఇక స్టార్ హీరోలు భారీ హిట్ కొట్టి ఏళ్లు గడుస్తోంది. బాలీవుడ్ నుంచి బలమైన సినిమాలు రాలేకపోతున్నాయి. ఈ క్రమంలో సౌత్ సినిమాలు బాలీవుడ్ ను దున్నేస్తున్నాయి. దీంతో బాలీవుడ్ హీరోలు సౌత్ డైరెక్టర్లతో సినిమాలు చేసేందుకు మంతనాలు జరుపుతున్నారు. ఇప్పటికే షారుక్ ఖాన్ అట్లీతో మూవీ చేసి భారీ హిట్ అందుకున్నాడు. మొన్ననే సన్నీడియోల్ కూడా తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో మూవీ చేసి హిట్ అందుకున్నాడు. రణ్ బీర్



కపూర్ తో సందీప్ రెడ్డి వంగా మూవీ చేసి భారీ హిట్ ఇచ్చాడు. ఇలా సౌత్ డైరెక్టర్లు మంచి హిట్స్ ఇస్తుండటంతో బాలీవుడ్ హీరోలు సౌత్ వైపు చూస్తున్నారు. మంచి హిట్ డైరెక్టర్లను పట్టేసి మూవీలు చేస్తున్నారు. తాజాగా అమీర్ ఖాన్ కూడా లోకేష్ కనగరాజ్ తో మూవీ చేస్తున్నట్టు- ప్రకటించాడు. సల్మాన్ ఖాన్ కూడా తెలుగు డైరెక్టర్ తో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అమీర్ ఖాన్ తో వంశీ పైడిపల్లి సినిమా అంటూ మొన్నటి దాకా వార్తలు వచ్చాయి. హృతిక్ రోషన్ కూడా సౌత్ డైరెక్టర్ తో తన తర్వాత సినిమా ఉంటుందని సమాచారం అందుతోంది. ఇలా బాలీవుడ్ హీరోలు అందరూ సౌత్ డైరెక్టర్ల వైపే చూస్తున్నారు. పైగా సౌత్ డైరెక్టర్లు వారికి హిట్లు ఇస్తున్నారు. అదే వారిని సౌత్ వైపు చూసేలా చేస్తోంది.

# హరిహర వీరమల్లు మరోమారు వాయిదా

**అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం**

పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న సరికొత్త చిత్రం 'హరిహర వీరమల్లు'. అనుకున్నట్‌ఉలగానే వాయిదా పడింది. ఇప్పటికే ఈ సినిమా పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. జూన్ 12న ఇది విడుదలవుతుందని భావించిన అభిమానులకు మరోసారి నిరాశ ఎదురైంది. 'హరిహర వీరమల్లు' మరోసారి వాయిదా పడినట్లు టీమ్ మరోఆరు అధికారికంగా ప్రకటించింది. అచంచలమైన ఓపిక, నమ్మకంతో 'హరిహర వీరమల్లు' సినిమాకు తోడుగా నిలిచిన అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రేమికులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. గతంలో ప్రకటించిన విధంగా జూన్ 12వ తేదీకి ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురావడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేస్తున్నాం. ఎంతో శ్రమించినప్పటికీ వివిధ కారణాల వల్ల ఆ రోజు సినిమాని విడుదల చేయలేకపోతున్నాం. కష్టమైనప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం



తీసుకోవాల్సి వచ్చింది. పవన్ కల్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలోఉంచుకుని దీనిని మరింత గొప్పగా తీర్చిదిద్దాలనేది మా ఆలోచన. ప్రతి ఫ్రేమ్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అద్భుతమైన చిత్రంగా మలిచే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నాం. అందుకే మేము మరికొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా గొప్ప చిత్రాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. సోషల్‌మీడియా వేదికగా జరిగే ప్రచారాలను ఏమాత్రం నమ్మవద్దని కోరింది. సినిమాకు సంబంధించిన విషయాలను తామే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పింది. అంతేకాకుండా త్వరలోనే ట్రైలర్ రిలీజ్ కానుందని.. కొత్త విడుదల తేదీని కూడా ప్రకటిస్తామని టీమ్ వెల్లడించింది. హిస్టారికల్ యాక్షన్ మూవీగా ఈ సినిమా సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ కథానాయిక. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. రెండు భాగాల్లో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## పెళ్లిపీటలు ఎక్కబోతున్న బిగ్‌బాస్ కంటెస్టెంట్.. ప్రొడ్యూసర్‌తో ఘనంగా ఎంగేజ్‌మెంట్

బిగ్‌బాస్ సీజన్ 7 కంటెస్టెంట్ శుభశ్రీ రాయగురు తొందరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతోంది. తన ప్రియుడు, ప్రముఖ నిర్మాత అజయ్ మైసూర్‌ను పెళ్లాడబోతోంది. తాజాగా వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా శుభశ్రీ వెల్లడించింది. ఈ మేరకు ఎంగేజ్‌మెంట్ ఫొటోలను షేర్ చేసింది. ఫైనల్లీ.. మా ఎంగేజ్‌మెంట్ జరిగిందనే క్యాప్షన్‌ను జోడించింది.

ఈ నిశ్చితార్థ వేడుకలోనే అజయ్ మైసూర్, శుభశ్రీ కలిసి చేసిన మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌ను లాంఛ్ విడుదల చేశారు. సాయికుమార్ వాయిస్‌తో ప్రారంభమైన ఈ పాట ఆ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌ను సిద్ధార్థ్ వాట్కిన్‌సన్ స్వరపరచగా.. సాహితీ చాగంటి ఆలపించారు. ఈ పాట రూపకల్పన సమయంలోనే అజయ్, శుభశ్రీ మనసులు కలిశాయి. తమ ప్రేమను మరో మెట్టు ఎక్కించి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలోనే శుభశ్రీ, అజయ్ మైసూర్ ఎంగేజ్‌మెంట్‌తో పాటు మెహందీ, సంగీత్ రిసెప్షన్ కార్యక్రమాలను కూడా వైభవంగా నిర్వహించారు. జూలైలో ఆస్ట్రేలియాలో అజయ్, శుభశ్రీ వివాహం జరగనుంది. కాగా, నిశ్చితార్థ వేడుకకు ప్రముఖ నటులు సాయికుమార్, సోహైల్, ఇతర బిగ్‌బాస్ కంటెస్టెంట్స్, పలువురు సెలబ్రిటీలు పాల్గొని నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. అజయ్ మైసూర్ తనకు మంచి స్నేహితుడు అని చెప్పాడు. ఈ జంట చిరకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. మెజెస్టీ ఇన్ లవ్ సాంగ్‌కు పనిచేసిన బృందం కూడా ఈ నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని పాట పాడి వీక్షకులను అలరించారు. ప్రొడ్యూసర్ అజయ్ మైసూర్ తన బ్యానర్ (అజయ్ మైసూర్ ప్రొడక్షన్స్)పై అమ్మరాజ్యంలో కడప బిడ్డలు, 10%ష్ట్ర% క్లాస్ డైరీస్ వంటి చిత్రాలతో పాటు నిర్మించారు. పలు షార్ట్ ఫిలింస్, 50కి పైగా మ్యూజిక్ ఆల్బమ్‌ల్లోనూ నటించారు.



## ప్రియదర్శితో మిత్రమండలి




టాలీవుడ్ నటుడు ప్రియదర్శి మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. మిత్రమండలి అంటూ ఈ సినిమాను తెరకెక్కించబోతుండగా.. బన్నీ వాసు ఈ సినిమాను సమర్పిస్తున్నారు. సప్త అశ్వ మీడియా వర్క్స్ మరియు వైరా ఎంటర్-టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రియదర్శి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ నిహారిక క కథానాయికగా నటించబోతుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్-టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్ర దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు. ఈ సినిమా బ్యాండ్ ట్రూప్ నేపథ్యంలో రాబోతున్నట్లు తెలుస్తుంది.

## సింగిల్ థియేటర్ల మనుగడకు ప్రమాదం

**ప్రేక్షకులను థియేటర్లకు రప్పిగలగాలి: బన్నీ వాస్**





ప్రస్తుత థియేటర్ల విధానం చూస్తే త్వరలోనే సింగిల్ థియేటర్లు మూతపడడం ఖాయమని నిర్మాత బన్నీ వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులను ఉద్దేశించి బన్నీ వాస్ కీలక పోస్ట్ పెట్టారు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు ప్రస్తుతం పర్సంటేజీ విధానంపై కాకుండా ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడంపై దృష్టి పెట్టాలన్నారు. థియేటర్లలో విడుదలైన నెలలోపే ఒక చిత్రాన్ని ఓటీటీలోకి తీసుకురావడం వల్ల.. భవిష్యత్తులో సింగిల్ స్క్రీన్ థియేటర్లు భారీస్థాయిలో మూతపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎగ్జిబిటర్లు, నిర్మాతలు గ్రహించాల్సింది, కరెక్ట్ చేసుకోవాల్సింది పర్సంటేజీ విధానం కాదు.

ప్రేక్షకులను తిరిగి థియేటర్లకు రప్పించడం ఎలా అన్న విషయాన్ని వాళ్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇప్పుడున్న అర్ధ రూపాయి వ్యాపారంలో నీది పావలా, నాది పావలా అని కొట్టుకోవడం కాదు. మునపటిలా మన వ్యాపారాన్ని రూపాయికి ఎలా తీసుకెళ్లాలి అనేది ఆలోచించాలి. సినిమా విడుదలైన 28 రోజుల్లోపే ఓటీటీకి ఇవ్వాలనే -టె-ండ్ కొనసాగితే రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో 90 శాతం సింగిల్ స్క్రీన్స్ మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని పెద్ద హీరోలు కూడా ఆలోచించాలి. మీరు రెండు సంవత్సరాలకు ఒక సినిమా, మూడు సంవత్సరాలకు ఒక సినిమా చేస్తే థియేటర్లకు ప్రేక్షకులు దూరమైపోతారు. ఈ సమయంలో చాలామంది యజమానులు తమ థియేటర్లను నడపలేక మూసేస్తారని బన్నీ వాస్ పేర్కొన్నారు.

# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

**యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్**




టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గిల్మాట్లాడుతూ, రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు. కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో సత్సంబంధాలు పెంచుకుంటా. వారితో మాట్లాడుతూ భద్రతాభావాన్ని కలిగిస్తా. వాళ్లతో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా. ఓ సారథిగా ఇది చాలా ముఖ్యం. భద్రతా భావం కలిగినప్పుడే ఆటగాళ్లు నూరు శాతం కష్టపడతారు. ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాలని భావిస్తున్నా. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆడి ఎన్నో విజయాలు అందించారు. వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టం. అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. జూన్ 20 నుంచి టీమిండియా ఇంగ్లండ్ పర్యటన ప్రారంభం కానుంది. లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్ మొదలవ్వనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్ కు తెరలేవనుంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## విజయంతో అన్నీ విప్పేసిన టాప్ బ్యూటీ.. !!

దాదాపు 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) ట్రోఫీని కైవసం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తమ చిరకాల కోరికను నెరవేర్చుకుంది. ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెంగళూరు జట్టు అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సంబరాల్లో భాగంగా బెంగళూరులో జరిగిన విజయోత్సవాల్లో తొక్కిసలాట చోసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మంది వరకు గాయపడ్డారు. ఈ వ్యవహారం ప్రస్తుతం క్రికెట్, రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. తొక్కిసలాటకు బాధ్యులను చేస్తూ సీటీ పోలీస్ కమీషనర్‌తో పాటు కొందరు ఉన్నతాధికారులను కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్సీబీ ప్రతినిధులను అరెస్ట్ చేయాల్సిందిగా అధికారులను సీఎం సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ వ్యవహారంపై కర్ణాటకలో విపక్షాలు ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ఆర్సీబీ ఏదో ప్రపంచకప్ గెలిచి స్వదేశానికి వచ్చినట్లుగా సన్మానాలు, సత్కారాలు, విజయోత్సవాలు ఎందుకు చేశారని నెటిజన్లు మండిపడుతున్నారు క్రికెట్‌కు ఉన్న పాపులారిటీ దృష్ట్యా దేశంలో మెగా టోర్నీలు జరిగినప్పుడు సోషల్ మీడియా సెలబ్రెటీలు, కొందరు హీరోయిన్లు తాము బీచ్‌లో అర్ధనగ్నంగా తిరుగుతామని, టాప్ విప్పేస్తామని సవాళ్లు విసురుతుంటారు. ఐపీఎల్ విషయంలోనూ ఇలాంటి వారు కొందరు తయారయ్యారు. కొద్దిరోజుల క్రితం కేరళకు చెందిన అంకిత అనే ఓ సోషల్ మీడియా సెలబ్రెటీ కూడా ఇదే రకమైన ఛాలెంజ్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అభిమాని అయిన అంకిత ఫైనల్లో తన ఫేవరెట్ జట్టు గెలవడంతో సంబరాలు జరుపుకుంది. సవాల్ మేరకు తన ఛాతి, నడుము భాగం కనిపించేలా బ్రాతో ఉన్న ఫోటో తీసి దానిని సోషల్ మీడియాలో పెట్టింది అంకిత. అయితే అసలు ఫోటో కాదని, నకిలీది అంటూ నెటిజన్లు ట్రోలింగ్‌కు దిగడంతో అంకిత స్వయంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. కొందరు గతంలో ఉన్న విభేదాలతో తనను టార్గెట్ చేశారని మండిపడింది. నా అభిమాన జట్టు గెలిస్తే ఏం చేస్తానని చెప్పానో ఆ మాటను నిలబెట్టుకున్నానని అంకిత క్లారిటీ ఇచ్చింది. అచ్చం ఇదే తరహాలో ట్రోలింగ్ బారినపడింది మరో సోషల్ మీడియా స్టార్. కాశ్మీర్‌కు చెందిన కృతిక సోనీ అలియాస్ శివానీ కాశ్మీరీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది. సోషల్ మీడియా ఖాతాలో ఈమెకు బాగా ఫాలోవర్స్ ఉన్నారు.

## తొక్కిసలాటపై సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే!!

ఐపీఎల్ 2025 ట్రోఫీ అందుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆనందమే లేకుండాపోయింది. ట్రోఫీ అందుకున్న అనంతరం బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద సంబరాల్లో జరిగిన తీవ్ర విషాదంతో సర్వత్రా ఆర్సీబీ జట్టుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట జరుగుతుందన్న సమాచారం ఉన్నా కూడా అలాగే సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు ఉండడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో వారిని.. వీరిని కాకుండా ఏకంగా విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే మొదలైంది. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ వేలల్లో హ్యాష్‌ట్యాగ్ ఉద్యమం నడుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. విజయోత్సవ యాత్ర బుధవారం ఆర్సీబీ యాజమాన్యం చేపట్టింది. విధానసౌభ, చిన్నస్వామి స్టేడియంలో రాజకీయ ప్రముఖులతోపాటు ఆర్సీబీ జట్టు ఆటగాళ్లు కూడా హాజరయ్యారు. అయితే స్టేడియం వద్ద లక్షలాది సంఖ్యలో అభిమానులు, ప్రేక్షకులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. పదుల సంఖ్యలో గాయపడిన వారు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. యావత్ క్రీడా ప్రపంచంతోపాటు భారతదేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటనలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు ఆర్సీబీ ఆటగాళ్లు తీవ్ర అలసత్వం ప్రదర్శించి ప్రమాద తీవ్రత పెరగడానికి కారణమయ్యారని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఆర్‌సీబీ, కర్ణాటక క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.



ఈ ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ వస్తోంది. అరెస్ట్ కోహ్లీ అనే నినాదం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రెండ్ చేస్తున్నారు. తొక్కిసలాట సమయంలో విరాట్ కోహ్లీ వ్యవహరించిన తీరు.. ఘటన జరిగి రెండు రోజులైనా కోహ్లీ నుంచి.. ఆర్సీబీ యాజమాన్యం నుంచి సరైన ప్రకటన రాకపోవడంతో విరాట్ కోహ్లీని అరెస్ట్ చేయాలనే డిమాండ్ మొదలైంది.

## ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్ మెంట్ కు బిగ్ షాక్ తగిలింది. జూన్ 4 బుధవారం ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి బెంగళూరు పోలీసులు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలేను అరెస్టు చేశారు. నిఖిల్ సోసాలే బెంగళూరు నుండి ముంబైకి బయలుదేరినప్పుడు అరెస్టు జరిగింది. బెంగళూరు విమానాశ్రయంలో ఆయనను అరెస్టు చేశారు. నిఖిల్ తోపాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్ టైన్ మెంట్ నెట్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్ను కూడా డీఎన్ఏ సంస్థతో కలిసి ఆయనే కోఆర్డినేట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించిన విషయం తెలిసిందే.

50 మందికిపైగా గాయపడ్డారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమని సోషల్ మీడియాలో చర్చలు మొదలయ్యాయి. అందర్నీ ఏకకాలంలో అనుమతించడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. కర్నాటక హైకోర్టు కూడా ఈ ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ చేపట్టింది. లక్షలాది మంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో వైఫల్యం ఎవరిదో తేల్చి చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఘటనకు కర్నాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా అరెస్టులు చోటుచేసుకుంటున్నాయి.

## జామీ ఒవర్టన్ రీ ఎంట్రీ

**టీమిండియాతో టెస్ట్ సిరీస్ కు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన**



టీమిండియాతో ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే తొలి టెస్టుకు 14 మందితో కూడిన బృందాన్ని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో పలువురు ఆటగాళ్లు రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ముఖ్యంగా జామీ ఒవర్టన్ గాయం నుంచి కోలుకుని ఈ టెస్టుకు అందుబాటులో ఉంటున్నాడు. అలాగే ఇటీవలే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో దుమ్ము రేపిన జాకబ్ బెతెల్ కూడా పిలుపు వచ్చింది. వీరి రాకతో ప్లేయింగ్ లెవన్ ఎంపికపై టీమ్ మేనేజ్మెంట్ లో చిన్నగా తలనొప్పి మొదలైంది. వైట్ బాల్ క్రికెట్ లో రెగ్యులర్ ఆటగాడైన ఓవర్టన్ 2022లో న్యూజిలాండ్ పై అరంగేట్రం చేశాడు. ఆ టెస్టులో రెండు వికెట్లతో పాటు 97 పరుగులు చేసి, తాను ఆల్ రౌండర్ నని ఘనంగా చాటాడు. అయితే తొలి టెస్టుకు తను ఫుల్ ఫిట్ నెస్ తో ఉన్నాడా..? లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ఇటీవల వెస్టిండీస్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో తను చేతిలేలి గాయంతో బాధపడ్డాడు. దాని నుంచి ఎప్పుడు కోలుకుని ఫుల్ ఫిట్ గా అవుతాడో క్లారిటీ లేదు. ప్రస్తుతం అతని పరిస్థితిని మెడికల్ టీమ్ అబ్జర్వ్ చేస్తున్నట్లు క్రికెట్ బోర్డు తెలిపింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609